# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 6 జనవరి 2025 : పేజీలు 8





పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అహోబిలాపురంలోని గవర్నమెంట్ హై స్కూల్ ప్రాంగణంలో మెగా జాబ్ మేళాను ప్రారంభంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

వివరాలు 2లో

# పాలన... గాలికి

**-అధికారుల కొరత తో కొట్టుమిట్టాడుతున్న సిద్ధవటం... -ఇన్చార్జిల పాలనలో రెవెన్యూ, పోలీస్ శాఖ**

**-భారీగా ఉన్న ప్రభుత్వ భూములు కాజేసేందుకు కుట్ర... -ఉన్నతాధికారుల నిర్లక్ష్యంపై సర్వత్ర విమర్శలు,,,**

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఆ మండలానికి ఒక చరిత్ర ఉంది, అలాగే పేరు మోసిన నాయకులు ఉన్నారు. జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలోనే ఉంది. రాష్ట్రంలోని అగ్ర నాయకులందరూ కడప జిల్లా పర్యటన కు వస్తే ఇక్కడికి రావాల్సిందే. మరి ఇన్ని ప్రత్యేక తలు ఉన్న ఇక్కడ పాలనమాత్రం గాలికి వదిలేసి ఇన్చార్జిల పాలనలో మండలాన్ని నెట్టేసి ప్రభుత్వ ఆస్తులపై కొందరు కన్నేసి, కావాలని ఇక్కడ అధికారులు భర్తీ కాకుండా చేస్తున్నారని జోరుగా విమర్శలు వినిపిస్తుంది. సిద్ధవటం మండలంలో అడవి ప్రాంతంతోపాటు, పుణ్యక్షేత్రాలు, ఇటు చేనేత భాండాగారాలైన మాధవరం, ప్రస్తుతం బంగారం ఏమైనా ఇసుక ఇలా చెప్పుకుంటూ పోతే సిద్ధవటం మండలంలో అనేక విలువైన ప్రభుత్వ ఆస్తులు ఉన్నాయి. అయితే ఇక్కడ తాహసిల్దార్ ఉండడు, వారి స్థానంలో ఇన్చార్జిలు ఉంటారు. ఎస్సైలు ఉండరు వారి స్థానంలో ఇన్చార్జిలు ఉంటారు. ఇలా ఒకటేమిటి ప్రజలకు అత్యవసరమైన రెవిన్యూ, పోలీస్ శాఖలో ఉండాల్సిన అధికారు లను భర్తీ చేయకుండా మరిఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇలా అధికారులు భర్తీ కాకపో వడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, విలువైన ప్రభుత్వ ఆస్తులను కాపాడాలంటే ఇన్చార్జులు కాకుండా అసలైన అధికారులే ఇక్కడ విధులు నిర్వహిస్తే ప్రభుత్వ ఆస్తులను కాపాడవచ్చు అని పలువురు తెలియజేస్తున్నారు. దీనికి తోడు పోలీస్ బెటాలియన్ కూడా ఈ మండలంలోనే ఉండడం చూస్తుంటే

మిగతా 2లో










# అనుభవం కోసం అష్ట కష్టాలు...

-ఆదేశాలు ఉన్నాయంటూ తప్పించుకుంటున్న రెవెన్యూ అధికారులు..

-అనుభవ సర్టిఫికెట్ల కోసం ప్రజల ఇబ్బందులు..

-కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణాలు

-కరుణించని రెవెన్యూ అధికారులు...

-విచారించైనా సర్టిఫికెట్లు జారీ చేయాలంటున్న ప్రజలు..

అనుభవం కోసం చాలామంది రెవిన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అష్ట కష్టాలు పడుతున్నారు. అనుభవం అంటే ఏదో ఉద్యోగ అనుభవమో లేక మరొకటి అనుకున్నారు అదేమీ కాదండోయ్,, తమ స్థలం, తమ ఇల్లు తమ అనుభవంలో ఉందని రెవెన్యూ అధికారుల నుండి అనుభవం సర్టిఫికెట్ పొందేందుకు ప్రజలు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్ని కావు. రెవెన్యూ అధికారులు మాత్రం మేము ఇవ్వలేమండీ ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నాయి అంటూ

మిగతా 2లో

# ఐపి బాంబుకు రంగం సిద్ధం



-నేడో రేపో దుకాణం సర్దేసేందుకు ఏర్పాట్లు..

-చాప కింద నీరులా వ్యవహారం

-పుల్లంపేట మండలంలో జోరుగా ఊహాగానాలు...

**పుల్లంపేట,మేజర్ న్యూస్:**

పుల్లంపేట మండలంలో మండల కేంద్రానికి అతి కొద్ది దూరంలో ఉన్న ఒక గ్రామంలోని ఒక నాయకుడు ఐపి బాంబు పేల్చనున్నాడు అని జోరుగా ఊహగానాలు వినిపిస్తున్నాయి. చాలా కాలంగా రాజకీయాల్లో కొనసాగుతున్న అతను పలువురి దగ్గర భారీగా అప్పులు చేసినట్లు సమాచారం. అయితే అప్పుల వాళ్ళ నుండి రోజురోజుకి ఒత్తిడి ఎక్కువ అవుతూ ఉండడం, తిరిగి చెల్లించే అవకాశం లేకపోవడంతో అతి త్వరలోనే అందరి నెత్తిన సెట గోపం పెట్టి ఐపీ బాంబు పేల్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఇటీవల కాలంలో ఇలాంటి సంఘటనలు చాలా సాధారణమైపోవడంతో ఆ నాయకుడు కూడా ఐపీ పెట్టేందుకు ఎటువంటి ఆలోచన లేకుండా సిద్ధమవుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఒకవేళ అతను ఐపి బాంబు పేలిస్తే మాత్రం ఆ బాంబు పేలుడికి ఎంతమంది బాధితులు రోడ్డున పడతారో అర్థం కాని పరిస్థితి ఇలా తయారైంది. మరి చూడాలి అతి త్వరలోనే పుల్లంపేట మండలంలో పేలనున్న ఈ ఐపి బ్లాస్ట్‌కి బలి అయ్యేది ఎవరో..



# టూరిజం హబ్‌గా కన్యకా చెరువు

-గంగమ్మకు చమర్తి జల హారతి

-ప్రతి చెరువు లో నీటి కోసం కాలువల ఆధునికరణ

-రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

**నందలూరు, మేజర్ న్యూస్:** నందలూరు మండలంలోని కన్యకా చెరువు అలుగు పారడంతో అలుగులోని గంగమ్మకు ఆదివారం ఆ గ్రామ ప్రజలతో కలిసి టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు టెంకాయ కొట్టి, పూలు, పట్టు వస్త్రాలను నీటిలో వదిలి జల హారతి పట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ కన్యకా చెరువుని టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. నందలూరు మండలంలో ఉన్న 4 చెరువులకు కిలో మీటర్ల మేర కాలువలు తవ్వి చెరువులలో నీటిని నింపిన కూటమి ప్రభుత్వానికి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. చెరువులను

మిగతా 2లో



## జాబ్ మేళాను ప్రారంభించిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్:**పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అహోబిలాపురంలోని గవర్నమెంట్ హై స్కూల్ ప్రాంగణంలో ఆదివారం 26 కంపెనీలతో మెగా జాబ్ మేళా ను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మరియు కంపెనీ ప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యోగాల నిమిత్తం చేరుకున్న నిరుద్యోగ యువతీ యువకులు వేలాదిమంది ముందుగా కంపెనీ ప్రతినిధులు ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద వారి వారి మొబైల్ ద్వారా రిజిస్టర్ చేసుకొని ఆయా కంపెనీల వద్దకు ఇంటర్వ్యూలకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పులివెందులలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ జాబ్ మేళాలో దాదాపు 26 కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయని, నిరుద్యోగుల వద్దకే వచ్చి ప్రముఖ సమస్త కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించు జాబ్ మేళాలు నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని, మీపై ఎన్నో ఆశల పెట్టుకొన చదివించిన తల్లిదండ్రులకు ఎంతో కష్టపడి మీరు చదివిన చదువులకు తగిన జాబ్ లభించినప్పుడే విద్యార్థులకు తల్లిదండ్రులకు మరింత గౌరవం తృప్తి కలుగుతుందని, చదువులు పూర్తయిన అనంతరం ఉద్యోగాల కోసం కంపెనీల చుట్టూ తిరిగి అవసరం లేకుండా కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలన్నదే మా ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు రానున్న రోజుల్లో మరిన్ని జాబ్ మేళా నిర్వహించే అవకాశాలు కూడా కల్పిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కంపెనీల ప్రతినిధులు కూటమి ప్రతినిధులు నిరుద్యోగ యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు

## దిగ్విజయంగా ముగిసిన హైందవ శంఖారావ సభ
### – శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి హర్షం



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** విజయవాడ కేసరిపల్లి వద్ద ఆదివారం జరిగిన హైందవ శంఖారావం భారీ బాహిరంగ సభకు బి.కొత్తకోట మండలం,బీరంగి గ్రామం, గూగూటికోనలో వెలసిన బండెన్నస్వామి ఆలయ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ,హిందూ ఆలయాలను హిందువులకు అప్పగించడం వంటి అంశాలపై జరిగిన హైందవ శంఖారావసభ విజయ వంతమైందన్నారు.దేశం నలుమూలల నుండి వివిధ పీఠాధిపతులు,హిందూ పెద్దలు హాజరై తమ అమూల్యమైన ఉపన్యాసాలు ఇచ్చారన్నారు.ప్రపంచానికి సంస్కృతి,సాంప్రదాయాలు నేర్పిన హిందువుల మనుగడ నానాటికీ తగ్గిపోతున్న కారణంగా ఈ సభ ప్రాధాన్యతను సంతరించు కుందన్నారు.ఆలయాలపై ప్రభుత్వ పెత్తనంతగ్గి, ప్రత్యేక బోర్డుల ద్వారా నిర్వహిస్తే రక్షించుకోవడం సులుభతరం అవుతుందన్నారు.ఆలయాలపై దాడులు, హిందువులపై దాడులు అరికట్టడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు.లేనియెడల హిందువుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.ఈ హైందవ శంఖారావం సభకు దేశం నలుమూలల నుండి లక్షలాదిగా తరలివచ్చి హిందూ ఐక్యతను చాటడం శుభసూచకమన్నారు. ఈ సభకు త్వరలో వచ్చిన ప్రతి ఒక్క హిందువుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసుకుం టున్నామన్నారు.

## కోవూరు విజయమ్మ భౌతికకాయానికి నివాళులర్పించిన వైసీపీ నాయకులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:**కోడూరు టౌన్ రంగనాయకులపేటకు చెందిన కోవూరు గంగాధరం తల్లి కోవూరు విజయమ్మ అనారోగ్యంతో మృతి ఆమెభౌతికకాయానికి ఘన నివాళు లర్పిస్తున్న కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర, మండల సేవాదారుల అధ్యక్షుడు యనమల రత్నయ్య మొదలగువారు నివాళు లర్పించారు.

## అనుభవం కోసం అష్ట కష్టాలు

**మొదటి పేజీ తరువాయి....తప్పించుకుంటున్నారు.**

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌బీ ప్రజా సమస్యలు తీర్చేందుకు రెవిన్యూ అధికారులు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. అయితే కొన్ని సమస్యలు మాత్రం పరిష్కరించే అవకాశం ఉన్న తప్పించుకునే దారులు రెవిన్యూ అధికారులు వెతుకుతున్నారు. ముఖ్యంగా అనుభవం సర్టిఫికేట్ ఇచ్చేందుకు రెవిన్యూ అధికారులు ఏమాత్రం సుముఖంగా లేరు. ఎందుకు అంటే ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నాయి తాము ఇవ్వలేమంటూ చెప్పేస్తున్నారు. అయితే గతంలో కొంతమంది అధికారులు అనుభవం సర్టిఫికెట్లు విచ్చలవిడిగా ఇవ్వడం తో చాలావరకు విలువైన భూములు పరుల పాలయ్యాయి. అయితే ప్రస్తుతం ఎక్కడో జరిగిన తప్పును సాకుగా చూపి నిజంగా అవసరం ఉన్న వారికి కూడా అనుభవం సర్టిఫికెట్ ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురి చేయడం భావ్యం కాదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అప్పో సప్పో చేసి ఇంటిని నిర్మించుకొని వాటిని తనకా పెట్టి అప్పులు తీర్చుకోవాలనో, లేకపోతే ఏదైనా వ్యాపారం చేయాలనో భావించే వారికి అనుభవం సర్టిఫికెట్ దక్కకపోవడంతో వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడో ఎవరో తప్పు చేస్తే అది అందరికీ ఆపాదిస్తూ నిజమైన అర్హులకు కూడా అనుభవం సర్టిఫికెట్లు ఇవ్వకుండా అధికారులు వ్యవహరించడం దారుణమని పలువురు ప్రశ్నిస్తున్నారు.

**క్షుణ్ణంగా విచారించి సర్టిఫికెట్లు జారీ చేయొచ్చు కదా,,,**

నిబంధనల ప్రకారం ఎవరైనా అనుభవం సర్టిఫికెట్ దరఖాస్తు చేసుకుంటే అన్ని పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అనుభవం సర్టిఫికెట్ జారీ చేయవచ్చు. అయితే ఒక్క రాజంపేటలో జరిగిన కొన్ని సంఘటనలు ఆధారంగా చేసుకొని పూర్తిగా అన్ని మండలాలలోనూ అనుభవం సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పుకుంటూ తాహసిల్దార్ లు అనుభవం కోసం వచ్చేవారికి రెవిన్యూ కార్యాలయాల్లోనే వింత సమాధానాలతో విచిత్ర అనుభవాన్ని అందిస్తున్నారు. మరి ఉన్నతాధికారులు ఇప్పటికైనా ఈ విషయంపై దృష్టి సారించి స్పష్టమైన ఆదేశాలతో అన్ని పత్రాలు ఉన్నవారికి, అర్హులైన వారికి అనుభవం సర్టిఫికెట్లు పూర్తిగా విచారించి అయినా మంజూరు చేస్తే కొందరి సమస్యలైనా తీరుతాయి. మరి సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు అంటున్న ప్రభుత్వం అనుభవం సర్టిఫికెట్ కోసం తిరుగుతున్న ప్రజల సమస్యలు ఎలా తీరుస్తుందో వేచి చూడాలి.

## పాలన...గాలికి

**మొదటి పేజీ తరువాయి....**మరి సిద్ధవటం మండలంలో అధికారులను నియమించేందుకు ఉన్నతాధికారులకు ఇష్టం లేదో లేక ఎవరైనా నియమించకుండా అడ్డుకుంటున్నారో అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి సిద్ధవటం మండలంలో అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్లు పేరు ఎంత ఉన్న కనీసం అధికారులు కూడా నియమించుకునే పరిస్థితి లేకపోవడం దురదృష్టకరం.

**సిద్ధవటంపై నిర్లక్ష్యానికి కారణం ఏమిటో?**

సిద్ధవటం మండలంలో అన్నీ ఉన్న మరి నిర్లక్ష్యానికి కారణం ఏమిటో అర్థం కావడం లేదు. ఇక్కడ పని చేసే అధికారులు బదిలీపై వెళ్లిపోవడం, వారి స్థానంలో కొత్తవారిని నియమించకపోవడం, ఇటీవల కాలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కొందరు బాగానే దృష్టి సారిస్తుండడం, ప్రస్తుతం రాష్ట్రంలో మంచి గిరాకీ ఉన్న ఇసుక ఈ మండలంలోనే ఉండడం తో స్వాహా చేసేందుకు రాజమార్గాన్ని ఎన్నుకుంటున్నారా లేక మండలంలో ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు, సమస్యలు తీరకపోయినా పర్వాలేదు, శాంతి భద్రతలు కాపాడకపోయినా పర్వాలేదు, ప్రభుత్వ భూములు అన్యాక్రాంత మైపోయిన పర్వాలేదు, పేద ప్రజల భవిష్యత్తు మారకపోయినా పర్వాలేదు అనుకుని పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం కాలేదు కానీ సిద్ధవటం లో అక్కడ వారు లేరు, ఇక్కడ వీరు లేరు అంటూ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న ప్రజలు ఆవేదనతో కూడిన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ తిట్టిపోస్తున్నారు. మరి చూడాలి సంక్రాంతి కి అయినా అధికారులను భర్తీ చేస్తారో లేదో..





## టూరిజం హబ్‌గా కన్యకా చెరువు

**మొదటి పేజీ తరువాయి....**నిండుకుండలా నీటితో కలకలాడటంతో రైతులు హర్షాతిరేకలు వ్యక్తం చేశారు. అభివృద్ధే ధ్యేయంగా రాజంపేట నియోజకవర్గాన్ని ప్రభుత్వ సహాయ సహకారాలతో అభివృద్ధి బాటలో నడిపిస్తామని చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. అనంతరం గ్రామ పెద్దలు, గ్రామస్తులతో కలిసి చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము, నందలూరు నీటి సంఘం అధ్యక్షులు బూశెట్టి వెంకటసుబ్బయ్య, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గొబ్బిళ్ళ సుబ్బరాయుడు, గంట వాసుదేవయ్య, పల్లె సుబ్రహ్మణ్యం, పాటూరు గ్రామ అధ్యక్షులు ముమ్మడిశెట్టి రమేష్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతి, నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు గంధం గంగాధర్, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబ సూర్యనారాయణ, నాయకులు రామసుబ్బన్న, మహిళ పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు వాణి, ఎంపీ రావు పెంచలయ్య, బుర్ర సుబ్బరాయుడు నారాపుశెట్టి శివ, ఎన్నారై రమణ, రాజా, రమణయ్య, రమేష్, గౌస్, బేగ్, మున్నూరు భాష, అమీర్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాపమ్మ మృతికి నివాళులర్పించిన వైయస్సార్సీపి అధికార ప్రతినిధి పంజం సుకుమార్ రెడ్డి





**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు మండలం అనంతరాజుపేట గ్రామపం చాయతీ రామయ్య పాలెం ఎస్టి కాలనీ తలపల వెంకటయ్య భార్య పాపమ్మ అకస్మాత్తుగా స్వర్గస్తులైనారు ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియజేసిన అన్నమయ్య జిల్లా వైయస్సార్సీపి అధికార ప్రతినిధి పంజం సుకుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, చంద్ర, బుడుగుంట పల్లి సూరి తదితరులు పాల్గొన్నారు.

**ప్రకటన**

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం ఈడిగపల్లి లో వెలసిన శ్రీ శివాలయం ను దేవాదాయ చట్టం 30/87ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7రోజుల లోపు రాయచోటిలోని అన్నమయ్య జిల్లా దేవాదాయ అధికారి గారికి తెలియజేయగలరని దేవాదాయ ఇన్స్పెక్టర్ సి శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

**ప్రకటన**

**అన్నమయ్య జిల్లా రామాపురం మండలం చిట్లూరు గ్రామం చెరువుముందరపల్లి లో వెలసిన శ్రీ రామాలయం ను దేవాదాయ చట్టం 30/87ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7రోజుల లోపు రాయచోటిలోని అన్నమయ్యజిల్లా దేవాదాయ అధికారి గారికి తెలియజేయగలరని దేవాదాయ ఇన్స్పెక్టర్ సి శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు.**

# విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి



– భారత్,విద్యార్థి హైస్కూల్స్ డైరెక్టర్ పి.శ్రీనివాసులు పిలుపు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు చిన్నతనం నుండే సేవా గుణం,నైతిక విలువలు పెంపొందించుకోవాలని బి.కొత్తకోట పట్టణంలోని భారత్,విద్యార్థి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్స్ డైరెక్టర్ పి.శ్రీనివాసులు సూచించారు.నైతిక విలువలు,సేవాగుణం అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఆయన ఇచ్చిన స్ఫూర్తితో విద్యార్థులు 10 క్వింటాళ్ల బియ్యం, వందమందికి దుస్తులు పోగుచేసి ఆదివారం మదనపల్లి పట్టణం,అమ్మచెరువు మిట్ట వద్ద గల వెలుగు ప్రత్యేక పాఠశాల సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డికి అందజేశారు.ఇందులో భాగంగా విద్యార్థి హైస్కూల్ కరస్పాండెంట్ ఉమరమణ కుమార్తె నవోమిక,భారత హైస్కూల్ కరస్పాండెంట్ జహనార ఇనాయతుల్లా సహాయ,సహకారంతో ముఖ్యంగా భారత్ హైస్కూల్ విద్యార్థుల సహకారంతో ఇంతటి బృహత్కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఉపాధ్యాయులు మానవత్వం,నైతిక విలువలు,సేవాగుణం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం వల్ల సేవాభావం పెరిగిందన్నారు.విద్యార్థుల చేత ఇలాంటి కార్యక్రమాలు చేయించడం ద్వారా వారిలో సేవాస్ఫూర్తిని పెంపొందించవచ్చునన్నారు.నవ సమాజ నిర్మాణానికి తమవంతు కృషి చేస్తామని ఆయన వెల్లడించారు.ఇందుకు సహకరించిన విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులకు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన 50 మంది యువత



**కలికిరి మేజర్‌న్యూస్ :** వాల్మీకిపురానికి చెందిన 50 మంది యువత మాజీ ముఖ్యమంత్రి, నల్లారి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. హోండా షోరూం యజమాని విష్ణు చైతన్య ఆధ్వర్యంలో 50 మంది యువకులు కలికిరి నగిరిపల్లి క్రాస్‌లో ఉన్న బిజెపి కార్యాలయానికి చేరుకుని మాజీ ముఖ్యమంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరి కాషాయ కండువా ధరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమైక్యాంధ్ర ముఖ్యమంత్రిగా కిరణ్ కుమార్ రెడ్డి పీలేరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఆయన పైన వున్న అభిమానం తో ఆయన అడుగుజాడల్లో నడవాలనే ఉద్దేశంతో బిజెపి పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని బిజెపి పార్టీతోనే దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రజలందరూ ముఖ్యంగా యువత బిజెపిని ఆదరించాలని కోరారు. పార్టీలో చేరిన యువకులు అందరినీ పేరుపేరునా పలకరించి వారికి కాషాయ కండువా కప్పారు. భరత్, యశ్వంత్, ప్రణీత్,ఉదయ్ కుమార్, వినాయక నరసింహులు తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నల్లారి ఆనంద్ రెడ్డి, పల్లవలి రెడ్డప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విక్టరీ పాఠశాలలో ఆత్మీయ సమావేశం అద్భుతం: ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :**

రైల్వే కోడూరు పట్టణంలోని విక్టరీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,టిడిపి నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డిలు ముఖ్య అతిథులుగావిక్టరీపాఠశాలఅధినేతలు నరసింహారెడ్డి రామకృష్ణారెడ్డి లు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్య మిత్రుల ఆత్మీయ సమావేశం లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని విద్యాసంస్థల అధినేతలు నూతన సంవత్సరము లో ఆత్మీయ సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. పోటీ ప్రపంచంలో మిత్రుల సమావేశం జరుపుకోవడం ఎంతో ఆనందాన్నిచ్చిందని అన్నారు. టిడిపి నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మార్గదర్శకులుగా పనిచేస్తున్న యాజమాన్యంవిద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడంలో వీరి పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. అదేవిధంగా పాఠశాల నిర్వహణ, విద్య విధానంలో మార్పులను మౌలిక మార్పులను ఉన్నత ఫలితాలను సొంతం చేసుకోవాలని ఆయన అన్నారు. ఉత్తమ ఫలితాలకు వేదికగా ప్రైవేటు పాఠశాలలు పనిచేస్తున్నాయని ఆయన కొత్త సంవత్సరంలో మేట్ అయిన ఫలితాలుఅన్నిపాఠశాలలకుదక్కాలని ఆకాంక్షిస్తున్నట్టు సాయి వికాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య, సిల్వర్ బిల్స్ అధినేత ఎం వి కుమార్, శిరిడి సాయి కళాశాల రత్నం, ధరణి పాఠశాల అధినేత ప్రసాద్, ఇలియాజ్ భాష, గురుదేవ వశిష్ట అధినేతనారాయణ వర్మ , ఆదర్శ పాఠశాల అధినేత కంచిరాజు చెంగల్ రాజు తోపాటు విక్టరీ పాఠశాల చెందిన విద్యార్థులు ముందస్తు భోగి పండుగను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను ముక్కా సాయి వికాస్ రెడ్డిని గజమాలతో విక్టరీ పాఠశాల అధినేతలు ఘనంగా సన్మానించారు.

# 14 వార్షిక గురుపూజ కార్యక్రమంలో పోతుల సాయినాథ్



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచేరువు మండలం వేపూరికోట గ్రామం బత్తలాపురం క్రాస్ నందు వరమ గురు శ్రీ శ్రీ శ్రీ యోగానంద స్వాముల వారి సంఖ్య నాల్గవ ఆరాధన మరియు14వ వార్షిక గురుపూజ కార్యక్రమం ఆహ్వానం మేరకు తంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి పోతుల సాయినాథ్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ డైరెక్టర్ సాహి, సురేష్ , హీరో షోరూం సురేంద్ర , అనిల్, రాజశేఖర్, ములకలచెరువు ఉపాధ్యక్షుడు మధు, తోట చంద్రమోహన్, నాగేంద్ర,అర్జున్ మరియు జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# వీరాభిమాని ఇంటికి వెళ్లిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**గాలివీడు, మేజర్‌న్యూస్ :** గాలివీడు మండలం, తలముడిపి గ్రామంలో మహంకాలమ్మ గ్రామ దేవత మొక్కుబడి సందర్బంగా మంత్రి వీరాభిమాని మద్దిరాల రెడ్డప్పరెడ్డి ఆహ్వానం మేరకు ఆదివారం వారి ఇంటికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెళ్లారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తలముడిపి గ్రామానికి చేరుకోగానే ఆ గ్రామ ప్రజలు మంత్రివర్యులకు పలు సమస్యలపై అర్జీలు సమర్పించారు ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రికి బహుమతిగా రాజసింహాసనం



**రాయచోటి, మేజర్‌న్యూస్ :** మండిపల్లి వీరాభిమాని, టిడిపి మైనార్టీ నాయకులు గఫార్, ఆదివారం రాయచోటి పట్టణం, థాన సర్కిల్ నందు గఫారియా ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి బహుమతిగా రాజసింహాసనం (కుర్చీ) ని బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి మైనార్టీ నాయకులు గఫార్ తన మీద ఉన్న అభిమానం ప్రేమ ఎన్నటికీ మరువలేనని కుర్చీ పైన నా ఫోటో వేయించి నాకు బహుమతిగా ఇవ్వడం ఎంతో గర్వంగా ఉందన్నారు. గఫర్ తన మీద చూపిన ప్రేమ, అభిమానం ఎన్నటికీ మరువలేనన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంజం, రామిరెడ్డి ధ్వజారెడ్డిలకు ఘన సన్మాన కార్యక్రమం



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలానికి చెందిన వైసిపి నాయకులు జిల్లా అధికార ప్రతినిధి గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పంజం సుకుమారెడ్డి స్థానిక పట్టణంలోని వైసీపీ నాయకులు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంజం సుకుమార్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంలో స్థానిక వైసీపీ నాయకులు ఘనంగా శాలువాలతో గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సిహెచ్ రమేష్ దొంతి రెడ్డి రాజారెడ్డి శివయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు

**రాజంపేట మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం తాళ్లపాక లో ఆడాప్ట్ ఎ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ ఆమెరికా వారి సౌజన్యంతో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో 20 మంది ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఇందులో గుండె,చర్మ ఎముకలు,నరములు,కంటి, ప్రసూతి, చిన్న పిల్లల, పంటి, జనరల్ సర్జన్, సంభందిత వ్యాధుల వారికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి రోగులను గుర్తించి వారికి పూర్తి స్థాయిలో ఫీజులు చెల్లించి సేవలు అందించ నున్నారు.ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో బాధితులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాన్వి ఇంటర్నే షనల్ స్కూల్ అధినేత శరత్ కుమార్ రాజు సభలో మాట్లాడుతూ ఎంతోమంది శ్రీమంతులు ఉన్నా,వారిలో సేవాగుణం కలిగిన వాళ్లు అతి తక్కువ వాళ్ళు ఉంటారని అటువంటి వారిలో ఎన్నారై భూపతి రాజు ఒకరే అని అన్నారు.ఆయన ఆడాప్ట్ ఎ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ తరపున రాష్ట్ర వ్యాప్తంగా పలు గ్రామాలను దత్తత తీసుకొని వైద్య శిబిరాలు నిర్వహించి వారిలో వివిధ రోగగ్రస్తులకు గుర్తించి వారికి ఉన్నతమైన హాస్పిటల్లో ఉన్నతమైన చికిత్స ఉచితంగా చేయించడం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగావైద శిబిరంలో పాల్గొన్న వైద్యులకు శాలువాలతో సత్కరించారు..



# అధికారులు భూ సమస్యలను నిర్లక్ష్యం చేయరాదు

## రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం, మేజర్‌న్యూస్ :** అధికారులు భూ సమస్యలను నిర్లక్ష్యం చేయరాదని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని మంత్రి నివాసం నందు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని దీంతో అన్నమయ్య జిల్లాలోని ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు.భూ బాధితులు ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలను మంత్రి స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండాస్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# ఘనంగా యూత్ కరాటే అసోసియేషన్-2025 క్యాలెండర్ ఆవిష్కరణ

## – హాజరైన పట్టణంలోని ప్రముఖులు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :**

మదనపల్లె పట్టణంలో కరాటే,స్పోర్ట్స్,యోగా శిక్షణ తోపాటు విశేష సేవ కార్యక్రమాలు నిర్వహించే యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏఆర్.సురేష్ నూతన ఆంగ్ల సంవత్సరం – 2025లో మరిన్ని సేవలు అందించాలని పలువురు పురప్రముఖులు ఆకాంక్షిం చారు.ఆదివారం యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వారి 2025 ఆంగ్ల సంవత్సర నూతన క్యాలెండర్లను సీనియర్ టిడిపి నాయకులు తులసీ రామకృష్ణ ఆచారి,బీసీ హాస్టల్ వార్డెన్ వెంకటేష్ ఆవిష్కరించడం జరిగింది.కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏఆర్.సురేష్ పిలుపు మేరకు ఈ కార్యక్రమానికి సత్యనారాయణ మెడికల్స్ అధినేత సత్యప్రసాద్,స్వర్ణకారసంఘ నాయకులు యుగంధర్ ఆచారి,మిట్స్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డిఎం.అభినయ్ కాంత్,సీనియర్ ట్రీట్మెంట్ ఆఫీసర్ ఎస్.ప్రభాకర్,బసినికొండ రమణ,కరాటే బ్లాక్‌బెల్ట్స్ షేక్ మిస్బా,ఎస్. మోహిబుల్ రెహ్మాన్,ఎస్.కాలేషా మస్తాన్,ఎస్. మహమ్మద్ ఉమర్,కె.తనుష్ కుమార్ రెడ్డి,షేక్ సాజియా,చారికేశ రాయల్,ప్రజ్వల్ రాయల్,కరాటే విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తదితరులు హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఏ.ఆర్.సురేష్ సేవా కార్యక్రమాలను వారు కొనియాడారు.అనంతరం పలువురికి క్యాలెండర్లు పంపిణీ చేశారు.

# అట్టహాసంగా వాసవి,వనిత క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణం

## – హాజరైన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ నాగ సుప్రజ



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** సేవా కార్యక్రమాలలో అంతర్జాతీయ వ్యాప్తంగా తనదైన ముద్రవేస్తున్న వాసవి,వనిత క్లబ్ మదనపల్లె నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు జరిగిన ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ నాగ సుప్రజ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వాసవి క్లబ్ అధ్యక్షుడిగా పొనగంటి అమరనాథ్,కార్యదర్శిగా పబతి మునిరాజ,కోశాధికారిగా కురపాటి కిషోర్ బాబు మరియు వనిత క్లబ్ అధ్యక్షురాలిగా ముంటిమడుగు శ్వేత,కార్యదర్శిగా భానురేఖ,కోశాధికారిగా బెంగళూరు సంధ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా నాగ సుప్రజ మాట్లాడుతూ వాసవి,వనిత క్లబ్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగానే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం శుభసూచకమన్నారు.వీటిని మరింత విస్తృతం చేయడమే లక్ష్యంగా నూతన కమిటీ సభ్యులు పనిచేయాలని కోరారు. నూతన కార్యవర్గం నూతనోత్సాహంతో పనిచేసి క్లబ్ కీర్తి ప్రతిష్టలను పెంచాలన్నారు.అనంతరం మదనపల్లె ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓం ప్రకాష్ మాట్లాడుతూ వాసవి క్లబ్ కార్యక్రమాలకు ఆర్యవైశ్య సంఘం సంపూర్ణ మద్దతు అందిస్తుందన్నారు.నూతన కమిటీ శక్తివంచన లేకుండా సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.అంతేకాకుండా మదనపల్లి ఆర్యవైశ్యుల ప్రాముఖ్యతను దేశవ్యాప్తం చేయాలన్నారు.అనంతరం నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మదనపల్లె అధ్యక్షులు ఓం ప్రకాష్,జిల్లా గవర్నర్ తేజ యశస్వి గుప్తా మరియు రాచపల్లి బాలాజీ,కృష్ణమూర్తి,సురేష్‌బాబు,నాగలక్ష్మి,వెల్వలూరి వెంకటేష్ బాబు,ఎస్.సురేష్ బాబు,వాసవి,వనిత క్లబ్ సభ్యులు,ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# తేనీటి విందులో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**రాయచోటి, మేజర్‌న్యూస్ :** రాయచోటి మండలం, కాటిమాయకుంట గ్రామం, మూలపల్లె నందు మాజీ సర్పంచ్ ,ఎంపీటీసీ కొండా భాస్కర్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆదివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తేనీటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మూలపల్లి గ్రామానికి చేరుకోగానే పలువురు ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని అర్జీ రూపంలో మంత్రికివిన్నవించారు.ప్రజలసమస్యలనుసానుకూలంగా విన్న మంత్రి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోపలువురుటిడిపినాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నిశ్చితార్థ వేడుకలలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, మేజర్‌న్యూస్ :** రాయచోటి పట్టణం, తాన సర్కిల్ నందు గఫారియా ఫంక్షన్ హాల్‌లో షేక్ అబ్దుల్ గఫార్ (ఉర్దూ అకాడమీ చైర్మన్ ) మనవరాలి నిశ్చితర్ధ వేడుకలలో ఆదివారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు షేక్ అబ్దుల్ గఫార్ కుటుంబ సభ్యులు పూల బొకే లతో ఘన స్వాగతం పలికారు.సాంప్రదాయ బద్ధంగా ఒకటవుతున్న నూతన జంటకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కత్తి రామలింగ రెడ్డికి డాక్టరేట్ ప్రధానం



**కెవిపల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరుకు చెందిన ప్రముఖ రంగస్థలం కళాకారుడు కత్తి రామలింగరెడ్డి కు హైదరాబాద్ మనము ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చక్రవర్తి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను గత నెల 28వ తేదీన హైదరాబాదులో అందుకున్నారు. కత్తి రామలింగారెడ్డి స్వగ్రామం అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం గున్నికుంట్ల గ్రామానికి చెందిన ఇతను గత 16 సంవత్సరాలుగా పీలేరు లో ఉంటూ రంగస్థలం కలలను ప్రదర్శిస్తున్నారు. ముఖ్యంగా చెక్కభజన ,కోలాటం, తాళం భజన, కాళ్లకు గజ్జులు నాట్యం వంటి కళలను అన్నమయ్య , కడప , చిత్తూరు, తిరుపతి, అనంతపురం జిల్లాలో సుమారు వందలాది ప్రదర్శనలను ఇచ్చి ఆ ప్రాంతం వారి మన్ననలను పొందారు. ప్రత్యేకించి తిరుపతి తిరుమల దేవస్థానం వారు వారి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేకంగా ఆహ్వానం పంపుతుంటారు . వారి ఆహ్వానం మేరకు తాను తాన తోటి కళాకారులతో వెళ్లి ప్రదర్శనలను చేస్తుంటాము. సుమారు 4000 మంది కళాకారులకు శిక్షణ ఇచ్చామని ఆయన తెలిపారు. నా ప్రతిభను గుర్తించి మనము ఫౌండేషన్ వారు నాకు డాక్టరేట్ ప్రధానం చేయడం నాకు చాలా సంతోషంగా ఉన్నది. భవిష్యత్తులో మరెన్నో కార్యకలాపాలతో పాటు ప్రదర్శనలు చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు.

# బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న రాములమ్మను పరామర్శించిన మంత్రి



**గాలివీడు,మేజర్‌న్యూస్ :** గాలివీడు మండలం, తలముడిపి గ్రామానికి చెందిన రఘునాథ్ రెడ్డి తల్లికి బ్లడ్ కాన్సర్ తో బాధపడుతున్న సందర్భంగా ఆదివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి రాములమ్మను పరామర్శించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాములమ్మ మెరుగైన వైద్యంపొందిత్వరగాకోలుకోవాలనిఆమెకుసూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సత్యమ్మ తల్లి ఆలయ రాజగోపుర నిర్మాణానికి విరాళం

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజకవర్గ వాల్మీకి పురం మండలం గండబోయనపల్లి కోటలో వెలిసిన శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ రాజగోపుర నిర్మాణానికి చిచ్చిలి కుటుంబ సభ్యులు 20.లక్షల రూపాయల భారీ విరాళం ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి సమక్షంలో ప్రకటించారు. కీర్తిశేషులు చిచ్చిలి కృష్ణారెడ్డి తనయుడు చిచ్చిలి హరికిరణ్, కీర్తి శేషులు చిచ్చిలి రాజారెడ్డి తనయుడు నిరంజన్ రెడ్డి కుటుంబ సభ్యులు ఆదివారం ఉదయం శ్రీ సత్యమ్మ తల్లి ఆలయానికి విచ్చేసి అమ్మవారిని సందర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయగాలిగోపురంనిర్మాణానికివిరాళంప్రకటించిన చిచ్చిలి కుటుంబానికి ఆలయకమిటీసభ్యులుఘనంగాసన్మానించారు.ఈకార్యక్రమంలో విజయ భాస్కర్‌రెడ్డి,చక్రపాణి,ఓబుల్‌రెడ్డి,ప్రభాకర్‌రెడ్డి,ఇట్లంవారిపల్లి సత్యనారాయణ రెడ్డి, అమరనాథరెడ్డి, సర్పంచ్ గుర్రప్ప, రమేష్, జయకుమార్ రెడ్డి,పులి నారాయణ రెడ్డి, రెడ్డెప్ప, పూజారి ఉత్తన్న పాల్గొన్నారు.



# వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పుష్పనాథ రెడ్డికి వైసిపి నాయకులు చిరు సత్కారం

పులివెందుల, మేజర్‌న్యూస్ : వైయస్సార్ కడప జిల్లా జిల్లా అధికార ప్రతినిధి మొడెం పుష్పనాథ్ రెడ్డిని సత్కరించిన మండల నాయకులు వైయస్‌ఆర్సీపీ జిల్లా అధికార ప్రతినిధిగా మొడెం పుష్పనాథ్ రెడ్డిని నియమించడం జరిగింది పుష్ప నాదిరెడ్డి నియామకం పట్ల వైఎస్‌ఆర్సిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మొడెం పుష్పనాథ్ రెడ్డిని శాలవా బొకేలతో సత్కరించడం జరిగింది. మొడెం పుష్పనాథ్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ పదవి ఇచ్చినందుకు వైఎస్ ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరియు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి కి జీవితాంతం రుణపడి ఉంటానని తనకిచ్చిన ఈ పదవిని పార్టీ కోసం ఛాయ శక్తుల కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో ములి బలరాం రెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు, ఓటూరు రసూలు ,రాష్ట్ర నూరు భాష వైసిపి అధ్యక్షులు, యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ గజ్జల అనూష మహేశ్వర్ రెడ్డి, ఆర్.తుమ్మలపల్లి, సర్పంచ్ కంచర్ల వెంకట సర్వోత్తమ్ రెడ్డి, పులివెందల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ పాపయ్య, పార్లమెంటరీ జనరల్ సెక్రెటరీ కొప్పుల వేణుగోపాల్ వైయస్‌ఆర్సీపీ యూత్ కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.



# యల్లటూరు ముని కాంతమ్మ నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు



పులివెందుల రురల్, మేజర్ న్యూస్ : భర్త లక్షిరెడ్డి, కుమారులు చిరంజీవి రెడ్డి, గిరినాథ రెడ్డి, కుమార్తె లు మారుతీ దేవి, హైమావతి దేవి కోడలు శ్రీవాణి, అల్లుడు ప్రభాకర్ రెడ్డి, మనవళ్ళు హృతిక్ కుమార్ రెడ్డి, చేతన్ కుమార్ రెడ్డి లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతురాలి ఇంటివద్ద పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపినట్టు రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంధువులు లేదా సన్నిహితులు మరణించిన నేత్రదానం చేయదలచుకున్న వారు 9966609364 లేదా 7093204537 లకు సంప్రదించి మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం అంధత్వంతో బాధపడుతున్న అంధులకు చూపు ఇచ్చే బృహత్కార్యం ప్రతి కుటుంబం ఒక సంప్రదాయంగా అలవరచుకోవాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# పన్నర్స్ అభిరామ్ పుట్టినరోజున రక్తదాన శిబిరం అభినందనీయం డాక్టర్ దీపిక రెడ్డి

పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణం నగరిగుట్టకి చెందిన తిరుమలేశ్వరి, చలపతి దంపతుల కుమారుడు అభిరామ్ 8 వ పుట్టినరోజు సందర్భంగా నగరిగుట్ట లోని గంగమ్మ దేవాలయం వద్ద అభిరామ్ పుట్టినరోజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో చలపతి కుటుంబ సభ్యులు, సన్నిహితులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలను రక్తనిధి మెడికల్ అధికారి డాక్టర్ దీపిక రెడ్డి, వైయస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత వీరారెడ్డి లు అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ దీపిక రెడ్డి మాట్లాడుతూ అభిరామ్ ప్రతి ఏడాది పుట్టినరోజు నాడు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని,రక్తదానం తో ప్రాణ దాతలు అవుతారని, చలపతి,తిరుమలేశ్వరి దంపతులను ఆదర్శం గా తీసుకుని పుట్టినరోజు వేడుకలలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రాణ దాతలు అవ్వాలన్నారు.18 సంవత్సరాలు నిండిన యువత ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రక్తనిధి సిబ్బంది అన్నమ్మల్,ప్రభావతి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : భారత ప్రభుత్వం, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ కేంద్రం కడప శాఖ, అమ్మ సేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ పురస్కరిం చుకొని మైదుకూరు నియోజకవర్గ (మైదుకూరు, ఖాజీపేట,చాపాడు,దువ్వూరు, బ్రహ్మంగారి మఠం మండలం) స్థాయిలో వాలీబాల్ పోటీలు జనవరి 08 తేదీ మేధా డిఫెన్స్ అకాడమీ క్రీడ మైదానం మైదుకూరు నందు జరుగునున్నయని ఈ వాలీబాల్ పోటీలను పోటీల నందు 15 - 29 సంవత్సరాలలోపు వారు అర్హులని పోటీల్లో గెలుపొందిన వారికి ట్రోఫీతో పాటు క్యాష్ ప్రైస్ ఇవ్వబడునన్నారు. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి భారత ప్రభుత్వం వారి సర్టిఫికెట్స్ ప్రధానం చేయబడుతుందని నెహ్రూ కేంద్ర అధికారి మణికంఠ గారు ఒక ప్రకటనలో తెలిపారు పోటీలో పాల్గొనదలచిన వారు 8520001065 నంబర్‌కు ఫోన్ చేసి వారి టీం పేరును నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు.

# జాబ్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన







పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలో శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మెగా జాబ్ మేళా కి నిరుద్యోగ యువతీ నుండి భారీ స్పందన దక్కింది. మెగా జాబ్ మేళాకు మొత్తం 2352 మంది నిరుద్యోగులు హాజరు కాగా ఉద్యోగాలకు 1040 మందిని ఎంపిక చేసిన కంపెనీలు. జాబ్ మేళాలో 26 కి పైగా పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించిన దిగ్గజ కంపెనీలు జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు.

# బ్రహ్మంగారిమఠంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎండోమెంట్ ఆర్‌జెసి చంద్రశేఖర్ ఆజాద్

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం బ్రహ్మంగారిమఠంలో గత మూడు సంవత్సరాలుగా దేవాదాయ శాఖ ఆధీనంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి ఈ కార్యక్రమాలను ఆదివారం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ పరిశీలించారు. స్థానిక దేవాలయం పరిధిలో అభివృద్ధిలో భాగంగా మఠం లో జరిగిన అభివృద్ధి పనులను ఆర్జెసి పరిశీలించారు. ఇందులో ప్రధానంగా అభివృద్ధి అధికంగా జరిగినట్లు ఆజాదుకు స్థానికులు తెలిపారు .అలాగే జరిగిన అభివృద్ధి పనుల్లో ప్రధానంగా పోలేరమ్మ గుడి ఆధునీకరణ, అలాగే షాపులో ఉన్న వారు సొంతంగా వారు తొలగించుకొని కొత్తగా రేకుల షెడ్డు రూములు నిర్మించుకొని దేవస్థానం కు బాడుగ కడ తామన్నారు.ప్రస్తుతం మఠం లో జరుగుతున్న పనులను ఆయన ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీతో కలిసి పరిశీలించారు పరిశీలనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించలేదు. ఈ కార్యక్రమంలో పూర్వపు మఠాధిపతి కుమారులు వెంకటాద్రి స్వామి. దత్తస్వామి స్థానిక నాయకులు భక్తులు పాల్గొన్నారు.



# 12న 1991కి చెందిన 10వతరగతి బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఈనెల 12న 1991 పదవ తరగతి బ్యాచ్ నిర్వహించే ఆత్మీయ సమ్మేళన ఆహ్వాన పత్రికలను ఆదివారం విడుదల చేశారు. ఎన్నో సంవత్సరాల తర్వాత పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకునేందుకు ఈ వేదిక ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణయ్య స్వామి, భాస్కర్ రెడ్డి, భూపాల్ రెడ్డి,సుబ్బయ్య ఆచారి, శ్రీనివాసులు రెడ్డి, నాగయ్య, రత్నకుమార్, వెంకటేశ్వర్లు తదితరులు వారు పాల్గొన్నారు.



# ఇంటికో పారిశ్రామికవేత్త.. అదే ప్రభుత్వ లక్ష్యం..!



## బ్యాంకు లింకేజీ ఋణాలతో జిల్లా పొదుపు సంఘాలకు ఆర్థిక చేయూత

## వైఎస్ఆర్ జిల్లాలో వెల్లివిరుస్తున్న మహిళా సంక్షేమం

### ప్రతి గ్రామీణ మహిళా.. గ్లోబల్ బిజినెస్ ఉమెన్‌గా ఎదగాలి : జిల్లా కలెక్టర్

కడప, మేజర్‌న్యూస్ : స్వయం సహాయక సంఘ మహిళల్లో ఆత్మ స్థైర్యాన్ని, ఆర్థిక భరోసాను నింపి.. ఆర్థిక పరిపుష్టిని సాధించడానికి ఎలాంటి పూచీకత్తు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం "బ్యాంకు లింకేజీ" రుణాలను అందిస్తోంది. ప్రతి కుటుంబం నుండి ఒక్కరైనా పారిశ్రామికవేత్తగా ఎదగాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా.. దిగువ, మధ్య తరగతి కుటుంబాల మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు బ్యాంకులతో పాటు మల్టీనేషనల్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుని వ్యాపారం, స్వయం ఉపాధి రంగాలలో స్థిరపడేలా.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి నేతృత్వంలోని జిల్లా యంత్రాంగం ప్రోత్సాహాన్ని, సహాయ సహకారాలను అందిస్తోంది. అన్ని రంగాల్లో మహిళలు ముందడుగు వేసేలా.. డీఆర్డీఏ, మెప్మా సంస్థల ద్వారా... క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతోంది. మహిళల ఆర్థిక అభివృద్ధితోనే సమాజ అభివృద్ధి సాధ్యం అవుతుందని నమ్మిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. రాష్ట్రంలో ప్రతి కుటుంబం నుండి ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలన్న ఆకాంక్షను.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆశయ సాధన దిశగా ఆచరణలోకి అడుగులేస్తున్నారు. అందుకు అనుగుణంగా మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు బ్యాంకు లింకేజీ కార్యక్రమం ద్వారా అపారమైన ఆర్థిక చేయూతను అందించేందుకు జిల్లా కలెక్టర్ చేపడుతున్న చర్యలపై జిల్లాలోని స్వయం సహాయక సంఘాల అక్కచెల్లెమ్మలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

**బ్యాంకు లింకేజీ ద్వారా సాయం..**

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో బ్యాంకింగ్ రంగం కూడా మహిళా సంఘాల ఆర్థిక ప్రగతికి తమవంతు తోడ్పాటునిస్తోంది. జిల్లాలో గ్రామీణ, పట్టణ పేదరిక నిర్మూలన అభివృద్ధిలో భాగంగా.. గ్రామీణ ప్రాంతంలో 2,79, 477 మంది మహిళలు కలిసి.. 27,574 స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి గ్రామీణ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతూ.. మహిళా సాధికారతను కూడా సాధిస్తున్నారు. కాగా బ్యాంకు లింకేజీ రుణాల మంజూరుపై 14-11-2024న డిఆర్డీఏ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్.. జిలాకు లక్ష్యాన్ని నిర్దేశించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు జిల్లాలో 18,335 పొదుపు సంఘాలకు రూ.858.22 కోట్ల మేరా రుణాలను అందజేయాల్సి ఉండగా..సెప్టెంబర్ 2024 మాసాంతానికి 6,447 సంఘాల కు గాను రూ.546.46 కోట్లను పంపిణీ చేసి 63.67% లక్ష్యాన్ని సాధించడం జరిగింది.

**ఉమెన్ లెడ్..**

ఎంఎస్ఎంఈ క్రింద "ఉమెన్ లెడ్ ఎంటర్ప్రైస్" రుణాలను స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు జిల్లాలో 100% మంజూరు చేయడం జరిగింది. మొత్తం 10 వేల మంది సంఘాల సభ్యులకు లక్ష రూపాయల నుండి 20 లక్షల వరకు వివిధ స్థాయిల్లో రుణాలను అందివ్వడం జరిగిం ది.ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా.. అడుగులేస్తున్న మహిళలు.. పలు ప్రభుత్వ పథకాల ద్వారా బ్యాంకుల నుండి ఆర్థిక సాయం అందుకుని.. తమ జీవితాల్లో వెలుగులను నింపుకుంటున్నారు. ప్రభుత్వ ఆర్థిక సాయాన్ని తమ స్వయం ఉపాధి యూనిట్లు, వ్యాపార నిర్వహణలో పెట్టుబడిగా పెట్టి సత్ఫాలితాలను సాధిస్తున్నారు. బ్యాంకు లింకేజీ, ఎమ్ఎస్ఎమ్ఈ ఫైనాన్సింగ్ సిస్టమ్ ద్వారా అందిన ఆర్థిక సాయాన్ని నిరుపయోగం కాకుండా.. సద్వినియోగం చేసుకుంటూ పొదుపు సంఘాల మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులేస్తున్నారు. అంతేకాకుండా.. తమపై అపారమైన నమ్మకంతో బ్యాంకు లింకేజీ రుణాలను అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్న జిల్లా కలెక్టర్ కు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలుపుకుంటున్నారు.

**గ్రామీణ మహిళలు గ్లోబల్ బిజినెస్ ఉమెన్‌గా ఎదగాలి...**

పలు సంక్షేమ పథకాల ద్వారా పొదుపు సంఘాల మహిళల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంచి.. వారి కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనేదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశ్యం. ప్రతి మండలం నుండి చురుకుగా ఉన్న స్వయం సహాయక గ్రూపులను గుర్తించి.. వారిని ఈ కామర్స్ బిజినెస్ లోకి అడుగులు వేసేందుకు ప్రోత్సహిస్తున్నాం. అంతేకాకుండా వారికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు సరైన శిక్షణను ఇస్తున్నాం. జిల్లా నుండి అత్యంత నాణ్యతా ప్రమాణాలను.. కలిగిన వందలాది రకాల ఉత్పత్తులను రూపొందించేలా.. మహిళల్లో నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నాం. బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా ఎలాంటి పూచీకత్తు లేకుండా రుణాలను అందిస్తున్నాం. స్వయం సహాయక సంఘాల మహిళలను కూడా ఈ కామర్స్ బిజినెస్ భాగస్వాములుగా అభివృద్ధి చేసి.. గ్రామీణ మహిళను గ్లోబల్ బిజినెస్ ఉమెన్ గా ప్రోత్సాహం కల్పిస్తున్నాం. అందుకోసం డీఆర్డీఏ, మెప్మా శాఖల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. ప్రభుత్వం, బ్యాంకర్లు అందిస్తున్న ఆర్థిక సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకుని మహిళలు సాధికారత దిశగా అడుగులేయాలి.

**- డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా కలెక్టర్, వైఎస్ఆర్ జిల్లా.**

**సీఎం సేవలు వెలకట్టలేనివి...**

పేద మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న బ్యాంకు లింకేజీ రుణాలు.. ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఇదివరకే.. మా ఇంటి వద్ద కిరాణా కొట్టును నిర్వహిస్తున్న నాకు.. బ్యాంకు లింకేజీ ఋణం ఎంతో సాయపడింది. మా సంఘానికి బ్యాంకు ద్వారా రూ.8,00, 000 రుణం అందగా నా వంతు వాటాగా రూ.80,000 పొందాను. ఆ మొత్తాన్ని వ్యాపార విస్తరణకు పెట్టుబడిగా పెట్టాను. వ్యాపారం ఆశాజనకంగానే నడుస్తోంది. మా మహిళా గ్రూపులకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవు. సకాలంలో తిరిగి రుణ చెల్లింపులు కూడా చేస్తున్నాను.



**- పి.మాధవి, మైథిలీ ఎస్.హెచ్.జి., నెమళ్ల దిన్నె, పెద్దముడియం మండలం.**

**బిజినెస్ ఉమెన్.. అని గర్వాంగా చెప్పుకుంటున్నా....**



ఒక బిజినెస్ ఉమెన్‌గా చాలా గర్వపడుతున్నాను. బ్యాంకు లింకేజీ ఋణాలు పొందేందుకు మా గ్రూపుకు అన్ని విధాలా అర్హతలు ఉండడంతో.. మెప్మా సంస్థ వారి ప్రోత్సాహంతో.. ఎప్పటినుండో బిజినెస్ చేయాలనే అభిలాష నెరవేరింది. రూ. 2,00,000ల ఋణం మంజూరవడంతో 6 నెలల క్రితం మిల్లెట్ ఫుడ్స్ వ్యాపారా న్ని ప్రారంభించాను. వ్యాపారం బాగా జరుగు తోంది. బిజినెస్‌లో బాగా అనుభవం వచ్చింది. జిల్లా యంత్రాంగం అందించిన ప్రోత్సాహంతోనే బిజినెస్ ఉమెన్ గా గుర్తింపు పొందాను. భవిష్యత్తులో నా వ్యాపారాన్ని మరింత విస్తృతం చేయాలనుకుంటున్నా. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ వారు కూడా మహిళల ఆర్థిక స్వావలంభనకు ప్రోత్సహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపు కుంటున్నా.

**- సి. భావన, వెంకటేశ్వర ఎస్.హెచ్.జి., రాజీవ్ మార్గ్, కడప సిటీ.**

# భక్తి శ్రద్ధలతో దివ్య పూజ బలి

## దివ్య సత్ప్రసాద ఆరాధన



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు పట్టణంలోని ఆర్సీఎం చర్చిలో ఆదివారం భక్తిశ్రద్ధలతో దివ్య బలి పూజ కార్యక్రమం జరిగింది. ఇక్కడి ఆర్సీఎం చర్చి ఫాదర్ మర్రెడ్డి ఆధ్వర్యంలో ఈ దివ్య పూజ బలి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దేవుని కనుగొని ఎలా ఆరాధించాలి? ఎలా ప్రార్థించాలి? అన్న విషయమే ఫాదర్ మర్రెడ్డి ఇక్కడి ఆర్సీఎం చర్చి విశ్వాసులకు తెలియపరిచారు. ముద్దనూరు మండలంలోని ముద్దనూరు పట్టణవాసులు, వేర్పుచర్ల, యామవరం, మంగపట్నం అలాగే ఎర్రగుంట్ల మండలంలోని ఆర్ టి పి పి నుంచి అనేకమంది ఆర్సీఎం చర్చి విశ్వాసులు ఇక్కడికి తరలివచ్చి ఇక్కడ జరిగిన దివ్య పూజ బలి కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇక్కడి విశ్వాసులు భక్తిశ్రద్ధలతో దివ్య సత్ప్రసాదం స్వీకరించారు. ఈ దివ్యబ పూజ బలి కార్యక్రమానికి ముందు జరిగిన దివ్య సత్ప్ర సాధ ఆరాధన కార్యక్రమానికి విశేషంగా విశ్వాసులు ఇక్కడికి తరలి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముద్దనూరు సిస్టర్లు, మంగపట్నం సిస్టర్లు, ఉపదేశి ప్రభాకర్, లతోపాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన విశ్వాసులు పాల్గొనడం జరిగింది.

# వ్యవసాయం ఇండిపెండెంట్ ఫిలిం పాటను ప్రారంభించిన మద్దూరి




పులివెందుల, మేజర్ న్యూస్: వ్యవసాయం ఇండిపెండెంట్ ఫిలిం చిత్రంలోని పాటను ఆదివారం మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకట్రామిరెడ్డి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆయన నివాసంలో ఈ చిత్రంలోని పాటను క్యాప్ కొట్టిప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొడ్యూసర్ సా రెడ్డి గంగాధర్ రెడ్డి, డైరెక్టర్ రఘు ఆధ్వర్యంలో చిత్రీకరించిన ఈ లఘు చిత్రం లోని పాట చాలా అద్భుతంగా ఉందన్నారు. అబ్బా టీవీ హరిప్రసాద్, ఈ లఘు చిత్రంలో నటించడం జరిగిందన్నారు. ఇండిపెండెంట్ ఫిల్ములు యూట్యూబ్లో మనిషికి ఆనందాన్ని కలిగిస్తున్న అన్నారు. ఖాళీగా ఉన్న సమయాలలో మనసు ప్రశాంతత కోసం ఈ లఘు చిత్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. అనంతరం వ్యవసాయం పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ప్రొడ్యూసర్ సా రెడ్డి గంగాధర్ రెడ్డి ని దృశ్యాలతో పూలహారంతో సత్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ సారెడ్డి గంగాధర్ రెడ్డి, మా ఊరి సినిమా ప్రొడ్యూసర్ మంజునాథ్ రెడ్డి, అన్నా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, అమర్ యాదవ్, నటులు రైతుబిడ్డ హరి, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పటాన్, చిక్కని హరి, మురళి, రాఘవేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ఉన్న హిందూ ఆలయాలకు స్వయం ప్రతిపత్తి ఇవ్వాలి

## విశ్వహిందూ పరిషత్



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : దేశవ్యాప్తంగా ఉన్న హిందూ ఆలయాలకు అన్నిటికి స్వయం ప్రతిపత్తి ఇవ్వాలన్న డిమాండ్‌తో విశ్వహిందూ పరిషత్ విజయవాడలో హైందవ శంఖారావాన్ని పూరించింది. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభకూ మండలం నుంచి 3000 మంది పైగా చేరుకున్నారు. విజయవాడ, కేసరపల్లి వద్ద సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో సభా ప్రాంగణం వసతి ఏర్పాట్లు చేశారు. సుమారు 4 లక్షల మందికిపైగా సభలో పాల్గనేలా కరపత్రాలు ఆహ్వానాలు అందజేశారు.ప్రత్యేక బస్సులు, రైళ్లలో భారీగా ఈ బహిరంగసభలో పాల్గొనేందుకు విజయవాడకు జనాలు తరలివెళ్లారు. కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, స్థానిక ఎమ్మెల్యేలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. హిందూ ఆలయాల పరిరక్షణపై సభలో చర్చించి వారు డిక్లరేషన్ చేయనున్నారు.హిందువులంతా ఏకమై దేవాలయాల పరిరక్షణకు కదలిరావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. హైందవ శంఖారావం సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ పలు ప్రాంతాల్లో, జిల్లాలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు, భారీ బైక్ ర్యాలీలు, నిర్వహించిన సంగతి తెలిసిందే. హైందవ శంఖారావంలో పాల్గొనేందుకు కేవలం ఒక్క జిల్లా నుండి దాదాపు 15వందల మంది ప్రత్యేక రైలులో చేరుకున్నట్లు తెలుస్తోంది. వివిధ మండలాల నుంచీ ప్రత్యేక బస్సులలో నేరుగా సభా స్థలి వద్దకే లక్షలాది మంది చేరుకున్నారు. అంతే కాక తమ సొంత వాహనాలలో భారీగా విజయవాడ చేరుకున్న హైందవులు. మండలం నుండి మల్లు నాగార్జున రెడ్డి, రమణారెడ్డి జనకయ్యా, హనుమంత్ రెడ్డి, రామాంజనేయులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి. కిరణ్మయి రెడ్డి



మైదుకూరు, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్సిపి జిల్లా సెక్రటరీగా పాలపోతుల కిరణ్మయి రెడ్డిని కేంద్ర పార్టీ కార్యాలయం నియమించింది ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేసీ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తనపై నమ్మకం ఉంచి తనకు బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు రవీం ద్రనాథ్ రెడ్డి అన్నకు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# సాగు భూమి సాధనకై రెండో దశ పోరాటం

### జనవరి 10న తహసిల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళన జయప్రదం చేయండి : గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి పిలుపు

యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : అర్హులైన పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలము ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రెండు ఎకరాల సాగు భూమి మంజూరు చేయాలని జనవరి 2 నుండి సిపిఐ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా ఈనెల 10న మండల తహసీల్దార్ కార్యాలయాల వద్ద జరుగు ఆందోళనకు వ్యక్తిగత అర్జీలతో రావాలని ఆదివారం స్థానిక తిప్పలూరు లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం.వి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన ఆర్జీదారుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇండ్లు ఇస్తాం, ఇంటి స్థలం ఇస్తాం, రేషన్ కార్డుతో పాటు మౌలిక సదుపాయాలైన రోడ్లు, కాలువలు, వీధిలైట్లు, 24 గంటలు త్రాగునీరు అందిస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలతో ఓట్లు దండుకొని అధికారంలోకి రాగానే ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలిచ్చి ప్రజలు ప్రజా సమస్యలను పూర్తిగా పక్కకు నెడుతున్నారని వారు ఆరోపించారు. దశాబ్దాల తరబడి పేదలు సొంత ఇంటి కల నెరవేర్చుకోవడం కోసం అధికారులు అధికార పార్టీ నేతల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న ఫలితం దక్కడం లేదన్నారు. గత ఐదు సంవత్సరాల జగన్ పాలనలో జగనన్న కాలనీల పేరుతో కేవలం ఒక సెంటు జాగా ఇచ్చి తక్షణం ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోకపోతే రద్దు చేస్తామన్న షరతులతో భయపడి ప్రజలు ఐదు రూపాయలు పది రూపాయలు వడ్డీలకు అప్పు తెచ్చి కట్టి చేసిన అప్పు తీర్చుకోలేక తాకట్టు పెట్టే పరిస్థితికి వచ్చారన్నారు. నివాసయోగ్యం కానీ ప్రాంతాలలో ఇవ్వడం వల్ల చాలామంది ప్రజలు ఇంటి స్థలాలు తీసుకోవడానికి నిర్మాణం చేపట్టడానికి నిరాకరించారన్నారు. చంద్రబాబు తాను అధికారంలోకి



రాగానే గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి 4 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి చేయిస్తానని ప్రకటించారన్నారు, తన ఎన్నికల వాగ్దానాన్ని తక్షణము అమలు చేయాలని ఇంటి నిర్మాణ వ్యయాన్ని ఐదు లక్షలకు పెంచి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. భూమి లేని నిరుపేదలకు రెండు ఎకరాల సాగు భూమి ఇవ్వాలన్నారు. పేదలకు ఇంటి స్థలం ఇవ్వడానికి నిరాకరిస్తున్న అధికారులు కళ్ళముందే విలువైన ప్రభుత్వ వంక వాగో చెరువు రాస్తా, అసైన్డ్, దేవాదాయ, ఈనామ్ , వక్ఫ్ భూములు చివరకు స్మశానాలు కూడా వదలకుండా ఆక్రమించి అమ్ముకునే డీకేటి మాఫియా కొమ్ము కాస్తున్నారన్నారు. అర్హులైన పేదలకు ఇంటి స్థలం సాగుభూమి సాధనకై పదిన జరిగే తాసిల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళనలు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# హైందవ శంఖారావం భారీ బహిరంగ సభలో పులివెందుల హిందువులు



పులివెందుల, మేజర్‌న్యూస్ : విజయవాడలో జరిగిన హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ లో ప్రతెక్య ట్రెయిన్ లో బస్ ల లో వెళ్లి మన పులివెందుల హిందూ బందువులు 500 మంది పాల్గొని ఆ సభ పెద్దలు చిన జీయర్ స్వామి,రాధ మనోహర్ దాస్,భారతం సత్యవాణి గారు,అయోధ్య ట్రస్ట్ చైర్మన్ గారు మరియు150 మంది పీఠాధిపతులు మన బ్రహ్మం గారి మటం వీరజనాధ స్వామి మరియు విశ్వ హిందూ పరిషత్ కేంద్ర రాష్ట్ర ప్రతినిధులు సభ వేదికని అలంకరించి ఈ కార్యక్రమంకి లక్షలాది హిందూ బందువులు ఆనందోస్తవంతో పాల్గొన్నారు.

# ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షేక్. ఖాజామోదిన్

పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రజా సంకల్ప వేదిక పరిధిలో అవినీతి నిరోధక విభాగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పులివెందుల టౌన్‌లోని ఎస్‌బిఐ కాలనీకి చెందిన షేక్. ఖాజా మోదిన్ ను నియమించినట్లు ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మదిరె రంగ సాయిరెడ్డి ప్రకటించారు. సోమవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ఒక లేఖలో రాష్ట్ర కమిటీ లో పలు కిలక పదవులు ప్రచురించారు. ఇందులో భాగం గా అవినీతి నిరోధక విభాగంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకటించారు. ఈ క్రమంలో షేక్. ఖాజా మోదిన్‌ను నియమించినట్లు తెలిపారు. రాష్ట్ర పరిధిలో జరుగుతున్న అవినీతి కార్యకలాపాలపై మరియు అవినీతికి పాల్పడుతున్న అధికారులపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన షేక్. ఖాజామోదిన్ మాట్లాడుతూ ఇంతటి బాధ్యతను తనపై నమ్మకంతో అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు రంగ సాయి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర పరిధిలో అవినీతిని నిర్మూలించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ప్రజా సంకల్ప వేదిక సభ్యులకి ధన్యవాదాలు తెలిపారు.



# 8న వెల్లాల పుణ్యక్షేత్రంలో వేలంపాట

### దేవస్థానం ఈవో కె.వి రమణ

రాజుపాళెం, మేజర్‌న్యూస్: పురాతనవెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ,శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయాలకు సంబంధించి ఈనెల 8న బుధవారం తల నీలాలు టెంకాయలు ఇతర వాటికి వేలంపాట నిర్వహిస్తున్నట్లు దేవస్థానముల ఈవో కె.వి. రమణ తెలిపారు టెంకాయలు పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు గాను ధరావతు రూ50 వేలు నగదు,భక్తులు సమర్పించిన తలనీలాలు ప్రోగు చేసుకునేందుకు వేలం పాటకు లక్ష నగదు ధరావత్తు,కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకునే హక్కు గాను రూ.10 వేలు నగదు ధరావత్తు చెల్లించాలన్నారు. ఈ మూడింటికి హెచ్చు పాటదారులకు ఒక ఏడాది పాటు టెంకాయలు పూజా సామాగ్రి అమ్మకం, తలనీలాలు,కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకునేందుకు హక్కు కల్పిస్తామన్నారు పోగు చేసి నిల్వ ఉంచిన తలనీలాల వేలంపాటకు నగదు ధరావత్తు రూ10 వేలు చెల్లించి వేలంపాటలో పాల్గొన్న హెచ్చు పాటదారునికి ఈ తలనీలాలను అందిస్తామన్నారు వేలంపాటలో పాల్గొనే పాట దారులు ఏదైనా ఫోటో గుర్తింపు ఆధార్ కార్డు చిరునామా ధ్రువీకరణ పత్రం పాన్ కార్డును ఒరిజినల్ జిరాక్స్ నకళ్ళనుతమ వెంట తీసుకురావాలన్నారు.

# కష్టపడి పార్టీలో ఏదైనా ఒక సంకల్పంతో పని చేస్తే పదవులు తథ్యం

కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని. వైయస్సార్సీపి పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు మంచి పదవులు అందుతాయని చెప్పటంలో సందేహం లేదు, అందుకే నేడు కలసపాడు మండలంలో కార్యకర్త నుండి, బూత్ స్థాయి వరకు, తదుపరి జేఏసీ మండల కన్వీనర్ గా పదవులు తీసుకున్న చిత్త రాజశేఖర్ రెడ్డి కి కడప జిల్లా ఎమ్మెల్సీ, మరియు ఎమ్మెల్యే డాక్టర్ సుధా కలసి కడప జిల్లా వైఎస్సార్సీపి సెక్రటరీ యాక్టివేట్ కన్వీనర్ గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి స్వగృహంలో ఆయనకు శాలువా వేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఎమ్మెల్సీ ఎమ్మెల్యే ఎన్నికల్లో తనదైన శైలిలో ఇచ్చిన పనిని పరిపూర్తి చేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లి పోవుటలో రాజశేఖర్ రెడ్డి లాంటి యువకులు ఎంతో అవసరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కలసపాడు మండల వైస్సార్సీపీ కన్వీనర్ అంకన్న గురువిరెడ్డి, మండల వైసీపీ నాయకుడు బోధనబోయిన



నారాయణ, మాజీ జడ్పిటిసి సగిలి సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఉద్యోగం సాధించిన యువకుడు యశ్వంత్

కలసపాడు: మేజర్ న్యూస్: వైయస్సార్ కడప జిల్లా బద్వేల్ రెవిన్యూ డివిజన్‌లోని కలసపాడు,మండలం,తెల్లపాడు గ్రామ పంచాయతీ లోని దూలం వారిపల్లె నివాసులైన ఒద్దెపోగు,యోహాను,సరోజనమ్మ,, దంపతుల కుమారుడు ఒద్దెపోగు యశ్వంత్ ఇటీవల తెలంగాణ లోని గ్రామీణ బ్యాంక్ ఉద్యోగం సాధించిన యువకుడు యశ్వంత్ ను పలువురు పెద్దలు బందువులు స్నేహితులు ఎంతో సంతోషంగా స్వీట్లు పంచుకున్నారు గ్రామంలో వారి కుటుంబ సభ్యులు బందువులు స్నేహితులు ఎంతో సంతోషంగా ఆనంద పరవసులయ్యారని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆనందోత్సవాలతో పాటు స్వీట్లు పంపిణీ చేశారు పలువురు వారి కుటుంబ సభ్యులకు అభినందలు తెలిపారు.

# న్యాయవాదులకు మద్దతుగా ఒకరోజు మద్దతు

### ఎస్‌డిపిఐ జిల్లా అధ్యక్షులు షేక్ అక్బర్ అలీ దీక్షక

కడప, మేజర్‌న్యూస్: కడప జిల్లాలో గత కొన్ని రోజులుగా గుర్రప్ప నాయుడు అధ్యక్షతన న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో ఫాస్ట్ ట్రాక్కోర్టును తిరుపతికి బదిలీ చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 145 ను వెంటనే రద్దు చేయాలని చేస్తున్న పోరాటానికి సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఎస్‌డిపిఐ కడప జిల్లా అసెంబ్లీ అధ్యక్షులు షేక్ అక్బర్ అలీ ఎస్డిపిఐ కార్యకర్తలు దీక్ష శిబిరం దగ్గర మద్దతు ఇవ్వడం ఒకరోజు దీక్షలో పాల్గొనడం జరిగిందని అసెంబ్లీ అధ్యక్షులు అక్బర్ అలీ తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కడప జిల్లాలో ఉన్నటువంటి ఫాస్ట్ ట్రాక్ కోర్టును యధావిధిగా కొనసాగే విధంగా చూడాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కడప జిల్లాలో ఉన్నటువంటి ఫాస్ట్ ట్రాక్ కోర్టును బది




లీ చేయకుండా యధావిధిగా కొనసాగే విధంగా చూడాలని కోరుకుంటున్నామని అక్బర్ అలీ అన్నారు. ఇందులో భాగంగా కడప జిల్లా అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి జాబిర్ అలీ ఖాన్,ఉపాధ్యక్షులు రఫీ ఖాన్, కార్యదర్శి సమీర్, ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నారై కేకే రెడ్డి సేవలు ప్రశంసనీయం

## ఎమ్మెల్యే ఆకేపాటి





రాజంపేట, మేజర్‌న్యూస్ : రాజంపేట మండలం కారంపల్లెలో ఆదివారం ఎన్నారై కేకే రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ మైక్ సెట్ వితరణ గావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే జిల్లా వైసీపీ అధ్యక్షుడు ఆకేపాటి అమర్నాథరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నారై కేకే రెడ్డి కుమార్తె పెళ్లి పురస్కరించు కొని జన్మనిచ్చిన జన్మస్థలానికి రుణం తీర్చుకోడానికి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. పాఠశాలకు కంప్యూటర్, మైక్ సెట్ ఇవ్వడమే కాకుండా వేదిక నిర్మిస్తానని మరింత అభివృద్ధికి సహాయం చేస్తారని చెప్పడం గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎన్నారై కేకే రెడ్డిని గ్రామస్తులు మేళ తాళాల మధ్య, డప్పు వాయిద్యాలు,బాజా భజంత్రీలతో,కోలాటాలు, చెక్కభజనలు, గొబ్బెమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేకే రెడ్డి మాట్లాడుతూ తన పుట్టిన గ్రామం ఋణం తీర్చుకోలేనిదని, గ్రామ ప్రజల కోసం తాను ఏ దేశంలో ఉన్న తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. తన కుమార్తె సాయి మిత్ర,అల్లుడు మేఘదీప్ రిసెప్షన్ సందర్భంగా గ్రామస్తులు కానీ విని ఇరుగును రీతిలో తమ పట్ల చూపిన ప్రేమానురాగాలు మరువలేనిమన్నారు. కాగా ఈ కార్యక్రమంలో ఎన్నారై కేకే రెడ్డి తమ పాఠశాలకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తమ ప్రసంగంలో కొనియాడారు. ఈ కార్యక్రమంలో నందలూరు రాజంపేట, ఒంటిమిట్ట, సిద్ధవటం ,సుండుపల్లె వీరబల్లె మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు తరలి వచ్చారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చిన్నపు రెడ్డి, ఇంటాక్ సభ్యులు కొండారెడ్డి, నారాయణరెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు సుబ్బారెడ్డి, మన్నూరు రామ లక్ష్మమ్మ,కార్య నిర్వహకులు శుభోదయ రెడ్డి, శివరామిరెడ్డి, గాలివీటి రాజేందర్ రెడ్డి, గాలివీటి భాస్కర్ రెడ్డి, గాలివీటి మదన్ రెడ్డి, భాస్కర్ రాజు, ఎంపీటీసీ బాబు, గాలివీటి వీర నాగిరెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, పెద్ద కారంపల్లి సర్పంచ్ అచ్చమ్మ, ఉపసర్పంచ్ వెంకట్రాజు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం రాజు, విద్యా కమిటీ చైర్మన్ కే. నాగలత, మరియు పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : కడప జిల్లా పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లె గ్రామ నివాసి తోట రామాంజనేయులు అనే యువ రైతు అప్పుల బాధతో పురుగుల మందు తాగి కడప రిమ్స్ ఆస్పత్రిలో చనిపోవడం జరిగినది. టమోటా వరి పంటలలో 13 లక్షల రూపాయల అప్పులు కావడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని, ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా వారి కుటుంబ సభ్యులు కోరారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# సంక్రాంతికి సై అంటున్న పందెం కోళ్ళు



లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలంలో పలు గ్రామాలలో సంక్రాంతి వచ్చిందంటే కోడిపందాలు మూడు రోజులపాటు ముమ్మరంగా సాగిస్తున్నారు. మరి మురారి చింతల గ్రామంలో గత వైసిపి ప్రభుత్వం లో కూడా కోడిపందాలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు. ఒక కోడిపందేలే కాదు, నక్క ముట్టి, జూదం, బుడకాటలు, మద్యం అమ్మకాలు ఈ ఆటల మధ్య లక్షల్లో చేతులు మారుతుంటాయి. ఇక్కడికి పోలీసులు రారు.అనే ధైర్యం,కానీ పోలీసులు మాత్రం అక్కడికి వెళ్లారు. ఈ సంక్రాంతి కైనా ఇది చట్టపరంగా అరికట్టి సాంప్రదాయపరంగా ప్రతి ఒక్కరూ ఇంటి దగ్గర ఉండి సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలి కొంతమంది పల్లె వాసులు కోరారు. లింగాల ఎస్ఐ మధుసూదన్ రావు మాట్లాడుతూ లింగాల మండలంలో కోడిపందాలకు ఎక్కడ పర్మిషన్ ఇవ్వలేదు అలాంటివి ఎక్కడ జరగవని ఆయన స్పష్టంగా చెప్పారు. కానీ ప్రతి గ్రామంలో సంక్రాంతి కోడిపందాలకు సై అంటూ ప్రతి గ్రామంలోనూ కోడి పుంజులను తెచ్చుకొని కోడి పందేలకు సై అంటున్నా పల్లె వాసులు, ఈ పందాలలో సంపాదించేవారు యాభై మంది ఉంటే లక్షల రూపాయలు పోగొట్టుకునేవారు వందలలో ఉంటారు. పోలీసు వారు ఈ కోడిపందాలను అరికట్టేలా చూడాలని లింగాల మండలం ప్రజలు కోరుకుంటున్నారు.

# అంధుల ఆశాజ్యోతి లూయి బ్రెయిలీ

### బ్రెయిలీ జయంత్యోత్సవాల సందర్భంగా రూరల్ సీఐ ఎన్వీ రమణ దివ్యాంగులకు నిత్యావసరాల వితరణ





పులివెందుల, మేజర్‌న్యూస్ : 1809లో ఫ్రాన్స్ దేశంలోని ప్యారిస్ సమీపంలో క్రూవే అనే ఒక చిన్న కుగ్రామంలో జన్మించిన లూయిస్ బ్రెయిలీ, తనచిన్నవయసులోనే రెండుకళ్ళను కోల్పోయినప్పటికీ, తన అసాధారణ ప్రతిభాపాటవాలతో, నిరంతర కృషితో ఆరుచుక్కల స్పర్శతో కూడిన ప్రత్యేక లిపిని కనుగొని, తానుచీకటిలో ఉండికూడా తనతోటి అంధులకు వెలుగులు ప్రసాదించేందుకు, అహర్నిశలు కృషి చేసి, తాను క్రొవ్వొత్తిలా కరిగిపోతూ, చూపులేనివారికి వెలుగులు చూపారని, బ్రెయిలీ స్ఫూర్తితోనే, తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో చదువుకునే రోజుల్లో తన బాల్యమిత్రుడు, అంధుడైన శ్రీనివాసులుకు తాను అన్నిరకాలుగా తోడ్పాటునందించే వాడినని, పులివెందుల నియోజకవర్గ వికలాంగులు తమసమస్య ఏదైనా, నిస్సంకోచంగా తనను కలిసి పరిష్కరించుకోవచ్చని, వికలాంగుల హక్కుల చట్టం -2016 ప్రకారం దివ్యాంగులను ఇబ్బంది పెట్టేవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, పులివెందుల పోలీసుశాఖ తరపున రూరల్ సీఐ ఎన్వీ రమణ బ్రెయిలీడే సందర్భంగా దివ్యాంగులకు చేయూతనివ్వడం అభినందనీయమని పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ పేర్కొన్నారు. అంధులలిపి ప్రదాత లూయి బ్రెయిలీ 216వ జయంత్యోత్సవాలలో భాగంగా పులివెందుల పట్టణం ముద్దనూరురోడ్డులో ఉన్న వికలాంగులకమ్యూనిటీభవనంలో, పులివెందుల రూరల్ సీఐ ఎన్వీ రమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంధుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఎస్పీ మురళి నాయక్, సీఐ తదితరులు బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సీఐ ఆర్థిక సాయంతో ముప్పైవేల రూపాయలు విలువజేసే నిత్యావసర సరుకులను 30 దివ్యాంగుల కుటుంబాలకు డీఎస్పీ చేతులమీదుగా పంపిణీ చేశారు. అంతకుమునుపు దివ్యాంగుల మధ్య బ్రెయిలీ జన్మదినోత్సవ కేకు కట్ చేసి అందరికీ అందజేశారు. ఈసందర్భంగా వికలాంగుల నెట్ వర్క్ ఆధ్వర్యంలో దివ్యాంగులు డీఎస్పీ, సీఐలను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. బ్రెయిలీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంధులను అభ్యుదయ వివాహం చేసుకున్న చిన్న, ప్రమీలను అభినందిస్తూ, ఆదర్శ అంధ దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం వికలాంగుల శిక్షణా కార్యక్రమాలకు తనవంతు పదివేల రూపాయలు విరాళం అందిస్తున్నట్లు డీఎస్పీ మురళి నాయక్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి వెంకట సుబ్బయ్య, సునీల్, కానిస్టేబుల్ పురుషోత్తమరెడ్డి, సంఘసేవకులు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి ప్రజలకు వాస్తవాలు చెప్పు

### టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి,



చాపాడు, మేజర్‌న్యూస్ నిన్నటి దినం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాస్తవాలు మాట్లాడలేదని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తల్లికి వందనం అన్నదాత సుఖీభవ పథకాల గురించి ఆయన మాటలు వింటుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని. జగన్మోహన్ రెడ్డి 2019 మ్యాను ఫెస్టోలో ఏమాన్నారంటే అధికారంలోకి వస్తే ఒక కుటుంబంలో ఎంత మంది బడికి పోయే పిల్లలు ఉన్న 15వేల రూపాయలు వేస్తామని మాట్లాడాడని ఇవ్వ లేదని, అలాగే రైతు భరోసా పథకం కూడా కేంద్రంతో సంబంధం లేకుండా 12వేలు రైతులకు ఇస్తా అని మాయమాటలు చెప్పి అధికారంలోకి వస్తానే నువ్వు చేసిన పని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు జగన్మోహన్ రెడ్డి అన్నారు. అమ్మబడి పథకం కుటుంబంలో ఒకరికి ఇచ్చిన విషయం మర్చిపోయార అని. అదే ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలలకు అమలు చేసిన విషయము మర్చిపోయరా అని ప్రశ్నించారు. అదే మా ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చిన మాట ప్రకారం ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం పథకం కింద వేస్తామని వేయలేదు,మరి రైతుల విషయానికి వస్తే మీరు ఇచ్చిన మాట ప్రకారం 12 వేల రూపాయలు ఇవ్వకుండా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 6 వేలను కలుపుకొని 12 వేల రూపాయలు వేసి 6000 రైతులకు ఎగ్గొట్టిన విషయం మర్చిపోయావా అన్నారు. మా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కేంద్రం ఇచ్చే డబ్బుతో కలుపుకొని 20 వేల రూపాయలు రేపు ఏప్రిల్ లో ఇస్తున్నామన్నారు. అయ్యా జగన్మోహన్ రెడ్డి వాస్తవాలు మాట్లాడి ప్రజలకు మేలు జరిగేలా ప్రభుత్వానికి సలహాలు ఇవ్వలే గాని తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సలహా ఇచ్చారు.

# వైసిపికి రాజీనామా చేసే ఆలోచనలో ఎంపీటీసీ...!

వేంపల్లి మేజర్ న్యూస్: నిన్న వైసిపి అధిష్ఠానం విడుదుల చేసిన పార్టీ పదవుల జాబితాలో తనకు పదవీ రాకపోవడంతో తీవ్ర మనస్తాపం చెందినట్లు ఆ ఎంపీటీసీ కుటుంబ సభ్యులు చెప్పుకొస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న తనకు సరైన గుర్తింపు దక్కడం లేదని నిన్న మొన్న పార్టీలోకి వచ్చిన వారికి పదవులు కట్టబెట్టడం ఆ ఎంపీటీసీ జీర్ణించుకోలేక పోతున్నారంట.వేంపల్లి సామాజిక మాధ్యమాల్లో వైసిపికి రాజీనామా చేసినట్లు ఆయన కుమారుడు పోస్టులు కూడా పెడుతున్నారు.భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటిస్తారని తెలుస్తుంది.

# ఆదమరిస్తే అంతే సంగతులు

### ప్రధాన రహదారిలో ప్రమాదాలకు నిలయంగా మారిన డ్రైనేజ్ మ్యాన్ హోల్



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో మారుతి హాల్ రోడ్ సమీపాన సూర్య డిజిటల్, మోక్ష ఆర్ట్స్ దుకాణాల ముందర డ్రైనేజ్ మ్యాన్ హోల్ పగిలి ప్రమాదాలకు నిలయంగా మారిందని వాహనదారులు, పాదచారులు ఆదమరిస్తే అంతే సంగతులు అంటూ వాపోతున్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు మాట్లాడుతూ మారుతి హాల్ ప్రధాన రహదారి రోడ్డు నందు ఎంతోమంది వేల సంఖ్యలో టూ వీలర్ ఫోర్ వీలర్ పాదుచారులు వెళుతూ ఉండడం అనునిత్యం జరిగే ప్రక్రియ అని, ఈ మ్యాన్ హోల్ పగిలి పలు ఇబ్బందులకు గురికాకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆ ప్రాంతవాసులు వేడుకుంటున్నారు.

# హృదయ పేట ఎస్సీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను, స్మశాన వాటిక చుట్టు ప్రహరీలను పునరుద్ధరించండి

కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లి గ్రామపంచాయతీలో హృదయ పేట ఎస్సీ కాలనీలో రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బ తినడంతో వాహనదారులు రాత్రిపూట చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, ఎస్సీ కాలనీ ప్రజలు తెలిపారు . ప్రస్తుతం గ్రామాలలో స్మశాన వాటికలు అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న పనులలో భాగంగా ముఖ్యంగా గ్రామాలలో, మౌలిక సదుపాయాలు రహదారులను పరిశీలనలోకి తీసుకొని ఎస్సీ కాలనీలలో కావలసిన, పనులను చేపట్టాలని అందుకు సంబంధించిన అధికారులు గ్రామంలో పర్యటించి తగిన నివేదిక ఏర్పాటు చేసి ఎస్సీ కాలనీలో ఉన్న సమస్యలను తీర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సందీప్, బాలుడు, తదితరులు పాల్గొన్నారు.



# శ్వాసపై ధ్యాసతో మనిషి జీవితం సార్థకత

### మాజీ జడ్పీ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎన్.తులసి రెడ్డి

పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : ప్రతి వ్యక్తి శ్వాసపై ధ్యాసతో ధ్యాన మార్గంలో పయనించాలని మాజీ జెడ్పీ చైర్మన్ డాక్టర్ తులసి రెడ్డి పిలుపునిచ్చారు. పులివెందుల శ్రీ సరస్వతి విద్యా మందిరం వేదికగా పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధ్యాన మహోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. భగవంతుడు మనిషిని తన ధర్మం ప్రకారం నడుచుకోవాలని సూచించారని అయితే మనిషి మాత్రం అ ధర్మంగా ప్రవర్తిస్తూ తనను తాను వినాశనానికి గురి చేసుకుంటున్నారని డాక్టర్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలోనిశ్రీ సరస్వతి విద్యా మందిరం నందు సుభాష్ పత్రీజీ నేతృత్వంలోని పిరమిడ్ స్పిర్చు వల్ సొసైటీ ఆధ్వర్యంలో పులివెందుల విశాలాక్షి దేవి ధ్యాన శక్తిపీఠం నేతృత్వంలో ధ్యాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి పిరమిడ్ స్పిర్చువల్ వల్ సొసైటీ అధ్యక్షులు కంచి రఘురామారావు, తిరుమల తిరుపతి దేవస్థానం టాస్క్ ఫోర్స్ డిఎస్పి బాలి రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ తులసి రెడ్డి మాట్లాడుతూ సృష్టిలో జంతువులు, మనుషుల మధ్య తేడాలను వివరించారు. స్వతహాగా మనిషి శాకాహారి అని కాకపోతే ధర్మ విరుద్ధంగా మాంసాహారిగా మారి రకరకాల కష్టాలను కొని తెచ్చుకుంటున్నారని వివరించారు. అలాగే మనిషి జన్మ లో సాధించవలసిన ముఖ్య అంశాలలో ఆధ్యాత్మికత తో పాటు ధ్యానమార్గం గొప్ప అనుసరణీయమని వివరించారు. కంచి రఘురాం మాట్లాడుతూ తమ సొసైటీ ఆధ్వర్యంలో ధ్యాన సదస్సులను నిర్వహించటం జరుగుతోందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో కూడా ధ్యానానికి ప్రాముఖ్యత ఇచ్చే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం తమ సొసైటీ ద్వారా అష్టాదశ అష్టోత్తర శత గృహ ధ్యాన మహోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ధ్యానంతో మనిషి పునీతులు అవుతారని వివరించారు. స్వర్గీయ పత్రీజీ ఆశయాలను లక్ష్యాలను ముందుకు తీసుకు వెళ్లే విధంగా తాము కృషి చేస్తున్నామని వివరించారు. టిటిడి టాస్క్



ఫోర్స్ డిఎస్పి బాల్ రెడ్డి మాట్లాడుతూ మనిషి ముఖ్యంగా సానుకూల దృక్పు దాన్ని కలిగి ఉండాలని వివరించారు. సానుకూల దృక్పథం వల్ల మనిషికి మేలు జరుగుతుందన్నారు. వ్యాపారంలో ప్రమాదాలలో నష్టంలో లాభం, కష్టంలో సుఖం పొందవచ్చు అన్నారు. మనకు జరిగిన విషయాలను సానుకూల దృక్పథంతో ఆలోచించి అంతా మనమంచికే భగవంతునికి ధన్యవాదాలు అని ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమాల్లో బెంగళూరు, తిరుపతి, అనంతపురం, తాడిపత్రి, ప్రొద్దుటూరు, పులివెందుల కు చెందిన ధ్యానులు అలాగే తొండూరు మాజీ జెడ్పిటిసి శివ మోహన్ రెడ్డి, స్వామి వివేకానంద గ్రూప్ ఆఫ్ విద్యాలయాల అధిపతి సోమశేఖర్ రెడ్డి ఎన్జీవో నేత చక్కా రాజకుల్లయప్ప, ప్రొద్దుటూరు చాపాడు ఎంఈఓ వంశీకృష్ణ, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అల్లం రంగనాయకులు, సీనియర్ జర్నలిస్ట్ చంద్రశేఖర్ రెడ్డి, కార్యక్రమం నిర్వాహకులు పులివెందుల రమేష్ రెడ్డి, సీనియర్ మాస్టర్ లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంకల్ప వేదిక ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ఉపాధ్యక్షులు జి.నరేంద్రనాథ్రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రజా సంకల్ప వేదిక పరిధిలో ప్రజా సమస్యల పరిస్కార వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా సైదాపురం కి చెందిన జి.నరేంద్రనాథ్ రెడ్డిను నియమించినట్లు ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మదిరె రంగ సాయిరెడ్డి ప్రకటించారు. సోమవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ఒక లేఖలో రాష్ట్ర కమిటీ లో పలు కిలక పదవులు ప్రచురించారు ఇందులో భాగంగా ప్రజా సమస్యల పరిస్కార వేదిక లో రాష్ట్ర ఉపాధ్యక్షులు గా జి . నరేంద్రనాథ్ రెడ్డిని ప్రకటించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నియమితులైన జి.నరేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇంతటి బాధ్యతను తనపై నమ్మకంతో అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు రంగ సాయి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర పరిధిలో ప్రజాల సమస్య లాని తన దృష్టికి వచ్చిన సమస్యను తీర్చుడానికి శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ప్రజా సంకల్ప వేదిక సభ్యులకి ధన్యవాదాలు తెలిపారు.

# మాస్టర్స్ బ్యాట్మెంటన్ జిల్లా డబుల్ విన్నర్‌గా మఠం వాసి




బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ : కడప నగరంలోని డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియం నందు ఆదివారం నాడు 35 సంవత్సరాలు పైబడిన క్రీడాకారులను మొదలుకొని ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక విభాగము చొప్పున 65 సంవత్సరాలు పైబడిన క్రీడాకారులకు బ్యాడ్మింటన్ ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలో బ్రహ్మంగారిమఠం వాసి కొత్తూరు గ్రామానికి చెందిన సూర్య ధన్య మోహన్ అలాగే కడప వాసి లోకేష్ జిల్లా డిస్టిక్ లెవెల్ 35 ప్లస్ డబుల్ విన్నర్ గా ఎంపిక అయినట్లు టోర్నమెంట్ రెఫ్రీ జిలాని భాషా తెలిపారు. ట్రోఫీని సర్టిఫికెట్లను అధికారుల చేత అందజేశారు. వీరు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఫిబ్రవరి సెకండ్ వీక్ నందు విజయవాడలో పోటీ నిర్వహిస్తారు. సూర్య ధన్య మోహన్‌కు బ్యాట్మెన్ లో విన్నర్ రావడంతో బ్రహ్మంగారిమఠం వాసులు స్నేహితులు, బంధువులు అతన్ని అభినందించారు.

# విజేతలకు బహుమతులు ప్రధానం

### పాస్టర్ సునీల్ దత్



కమలాపురం, మేజర్‌న్యూస్ : నగర పంచాయతీలోని నిస్సి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా నిస్సి మినిస్టర్ చర్చి ఆధ్వర్యంలో సంఘం పెద్దలకు యువతి యువకులకు ఆటల పోటీలు నిర్వహించామని మినిస్ట్రీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ సునీల్ దత్ తెలిపారు ఆదివారం ఆయన మాట్లాడుతూ నిస్సి చర్చి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా ప్రార్థనలను ఘనంగా నిర్వహించామన్నారు అదేవిధంగా సంఘం పెద్దలకు యువతి యువకులకు ఆటల పోటీలు నిర్వహించామని ఈ ఆటల పోటీలలో వయస్సు తేడా లేకుండా అందరూ పాల్గొనడం అభినందనీయం అన్నారు ప్రతి సంవత్సరము నూతన సంవత్సరం ఏడుకా సందర్భంగా క్రీడా పోటీ నిర్వహిస్తున్నామని అందులో గెలుపొందిన వారికి బహుమతులు కూడా అందజేస్తున్నామన్నారు మహిళలకు లెమన్ స్పూన్ పోటీలు యువతి యువకులకు పరుగు పందెము తాడు లాగుట తదితర పోటీలు నిర్వహించామన్నారు ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశామని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్వాతి షారోన్ దత్ సురేష్ బాబు నిస్సి సంఘం పెద్దలు పాల్గొన్నారు

## హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులు ప్రారంభం

### – జెసిబిలతో చదును చేయిస్తున్న మండిపల్లె మధుసూదన్ రెడ్డి




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బసినికొండ పంచాయతీ, గంగన్న గారిపల్లి సర్వే నెంబర్ -971లో 6.75 ఎకరాలలో హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి పనులు ప్రారంభ మయ్యాయి. ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు ఆదివారం మండిపల్లి మధుసూదన్ రెడ్డి తన జెసిబిల సహాయంతో స్మశాన వాటిక స్థలంలో చెట్లు,పిచ్చి మొక్కలను తొలగించి చదును చేయించారు.ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో హిందువులకు సరైన స్మశాన వాటిక లేకపోవడంతో మృతదేహాలను ఖననం చేసేందుకు ఇబ్బందిగా ఉండేద న్నారు.బసినికొండ పంచాయతీ టిడిపి నాయకుల సహకారంతో ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్మశాన వాటిక అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని తెలిపిన విషయం విదితమే.ఆయన పిలుపు మేరకు ఇప్పటికే పలువురు దాతలు విరాళాలు అందజేయడం శుభసూచక మన్నారు.అదేవిధంగా ఆ స్థలాన్ని శుభ్రం చేయాలని తనను ఆదేశించా రని,దీంతో జెసిబిలతో ఆ స్థలాన్ని శుభ్రం చేయడం జరిగిందన్నారు.హిందూ స్మశాన వాటికి అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన కోరారు

## అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి యాక్టివిటీ కార్యదర్శిగా కనక రాజ



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అన్నమయ్య జిల్లా యాక్టివిటీ కార్యదర్శిగా మాదినేని కనకరాజా నియమితులయ్యారు ఆయన మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కారకులైన మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి మాజీ ఎమ్మెల్యే కొరముట్లశ్రీనివాసులకిఆయన కృతజ్ఞతలు తెలియజేశారు పార్టీ ఆదేశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేసి తన మీద ఉంచిన నమ్మకానికి న్యాయం చేసే విధంగా ప్రయత్నం చేస్తానని కాపు సామాజిక వర్గంలో కూడా చైతన్యం తీసుకువచ్చి తిరిగి పార్టీ అధికారంలోకి రావడానికి తను శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు ఎప్పుడు ఎన్నికలు జరిగినా కోడూరు నియోజకవర్గంలో వైసీపీ భారీ మెజారిటీ సాధిస్తుందన్నారు.

## హైందవ శంఖారావ సభకు హాజరైన మదనపల్లి ప్రముఖులు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** సనాతన ధర్మం,హిందూ ఆలయాల పరిరక్షణే ధ్యేయంగా ఆదివారం విజయవాడ సమీపంలోని కేసరిపల్లి వద్ద జరిగిన హైందవ శంఖారావ భారీ బహిరంగ సభకు మదనపల్లి నుండి ప్రముఖులు హాజరయ్యారు.ఇందులో ముఖ్యంగా బీజేపీ జాతీయ అధ్యక్షులు చల్లపల్లె నరసింహారెడ్డి,విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు,విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ తదితరులు సభకు వెళ్లిన వారిలో ఉన్నారు.ఈ సందర్బంగా చల్లపల్లె నరసింహారెడ్డి, డాక్టర్ ఎన్.సేతులు మాట్లాడుతూ ఆలయాల పరిరక్షణ,హిందూ ధర్మాన్ని కాపాడడానికి ప్రతి ఒక్క హిందువు నడుం బిగించాలన్నారు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా అనేక ఆలయాలపై దుండగులు దాడులు చేస్తున్నారని,ఇది మంచి సంకేతం కాదన్నారు.దేశ సంస్కృతి,సాంప్రదాయాలకు ఆలయాలలు నిదర్శనమన్నారు.ఆలయాల పరిరక్షణ కొరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను మరింత కఠినతరం చేయాలన్నారు.కేసరిపల్లి మైదానం కాషాయంతో కళకళలాడిందని,దేశంలోని వివిధ పీఠాధిపతులు,లక్షలాదిగా హిందూ బాంధవులు తరలిరావడం మన ఐక్యతకు నిదర్శనమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సభలు మరెన్నో నిర్వహించి హిందువుల్లో చైతన్యం తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.




# చెరువులు కూటమి ప్రభుత్వంలోనే పూర్తి అభివృద్ధి

### టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



కన్యకాశాల్లో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న చమర్తి

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలంలోని కన్యకా చెరువు అలుగు పారడం తో కన్యకా చెరువు నీటి సంఘం అధ్య క్షుడు బుసెట్టి వెంకట సుబ్బయ్య ఆహ్వానం మేరకు ఆదివారం టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు హాజరయ్యారు. అలుగు పారిన చోట గంగమ్మ ఏర్పాటు చేసి టెంకాయ కొట్టి, పూలు, పట్టు వస్త్రాలను నీటిలో వదిలి జల హారతి పట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ కన్యకా చెరువుని టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. నందలూరు మండలంలో ఉన్న 4 చెరువులకు కిలో మీటర్ల మేర కాలువలు తవ్వి చెరువులలో నీటిని నింపదానికి సహకరించిన మా కూటమి ప్రభుత్వానికి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. చెరువులను నిండుకుండలా నీటితో కలకలాడటంతో రైతులు హర్షాతిరేకలు వ్యక్తం చేశారు. అభివృద్దే ధ్యేయంగా రాజంపేట నియోజక వర్గాన్ని ప్రభుత్వ సహాయ సహకారాలతో అభివృద్ధి బాటలో నడిపిస్తామని చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. అనంతరం గ్రామ పెద్దలు, గ్రామస్తులతో కలిసి చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ చైర్మన్ ఎద్దుల సుబ్బ రాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము, నందలూరు నీటి సంఘం అధ్యక్షులు బూశెట్టి వెంకటసుబ్బయ్య, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గొబ్బిళ్ళ సుబ్బరాయుడు, గంట వాసుదేవయ్య, పల్లె సుబ్రహ్మణ్యం, పాటూరు గ్రామ అధ్యక్షులు ముమ్మడిశెట్టి రమేష్, నియోజక వర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతి, నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు గంధం గంగాధర్, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబ సూర్యనారాయణ, నాయకులు రామసుబ్బన్న, మహిళ పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు వాణి, ఎంపీ రావు, పెంచలయ్య, బుర్ర సుబ్బ రాయుడు నారా పుశెట్టి శివ, ఎన్నారై రమణ, రాజా, రమణయ్య, రమేష్, గౌస్, బేగ్, మున్నూరు భాష, అమీర్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి డిఏలపై మంత్రికి వినతి

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయులకుపెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి డిఏలపై ప్రతినెల ఒకటో తారీఖున జీతాలు చెల్లించేలా చూడాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి కి ఉపాధ్యాయుల సంఘం నాయకులు ఆదివారం మంత్రి క్యాంప్ ఆఫీస్ లో వినతి పత్రం సమర్పించారు మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఉపాధ్యాయుల సమస్యలపై పలు సమస్యలపై మంత్రిత్వ చర్చించినట్లు సంబేపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులునల్లమల్ల రామాంజనేయులు తెలిపారు మంత్రి సానుకూలంగా స్పందించారని ఈ సమస్యల ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఉపాధ్యాయ సమస్యలను తీసుకెళ్తానని వారి సమస్యలను తొందరలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చినట్లు తెలిపారు చంద్రబాబు నాయుడు సీఎం గా ఉన్న కాలంలోనే ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేశారని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలియజేశారు ఉపాధ్యాయులు అంటే చంద్రబాబు నాయుడుకు ఎనలేని అభిమానం అని ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన తెలిపారు ఉపాధ్యాయులకు వలసిన పిఆర్సి డిఎలు తొందరగా వచ్చేలా కృషి చేస్తాననిఆయనతెలిపారుఅంతేకాకుండా ఉపాధ్యాయులు అంటే ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడుకి ఎంతో అభిమానం అని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సంఘం నాయకులు శివహరి రెడ్డి అప్ప రెడ్డి వాలునాయక్ పాల్గొన్నారు.



## అన్నమయ్య జిల్లా వైయస్సార్సీపి అధికార ప్రతినిధిగా పంజం సుకుమార్ రెడ్డి



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు వైయస్సార్సీపి సీనియర్ నాయకులు పంజం సుకుమార్ రెడ్డికి అన్నమయ్య జిల్లా వైయస్సార్సీపి అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు, అలాగే అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులుగా సీనియర్ నాయకులు టంగుటూరి కృష్ణారెడ్డి, అన్నమయ్య జిల్లా ఆక్టివ్ కార్యదర్శులుగా ముద్దలూరు సుబ్బరామరాజు నియమితులయ్యారు ఈ శుభ తరుణంలో వారిని గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ద్వాజారెడ్డి, ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు,సర్పంచ్ హరికృష్ణ రెడ్డి , మల్లు కృష్ణారెడ్డి, దామర్ల సిద్దయ్య, డివి రమణ ,బత్తల సుబ్రహ్మణ్యం, ప్రసాద్ రెడ్డి. మరియు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రత్యేక కమిటీతో హిందూ స్మశాన వాటిక అభివృద్ధి

### – మాజీ సైనిక సంఘం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** బసినికొండ పంచాయతీ,గంగన్నగారి పల్లి వద్ద హిందూస్మశాన వాటిక అభివృద్ధికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు మాజీ సైనిక సంఘం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. ఆదివారం నిమ్మనపల్లి సర్కిల్ తన కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన హిందూ స్మశానవాటిక అభివృద్ధి సమా వేశానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరై స్మశాన వాటిక అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తాన న్నారు.ఒక ముస్లిం మైనార్టీ ఎమ్మెల్యే హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి సహకారం అందిసా మనడం శుభసూచ కమని, అలాంటి ఎమ్మెల్యే పట్ల హిందువులంతా గర్వపడాల న్నారు.అంతేకాకుండా రూ.కోటితో స్మశాన వాటిక అభివృద్ధికి ఆయన భరోసానిచ్చానన్నారు.పట్టణంలోహిందువులు సుమారురెండులక్షలకు చేరుకున్నారన్నారు.కావున స్మశాన వాటికలనుఅభివృద్ధి చేయాల్సి ఉందన్నారు.స్మశాన వాటిక అభివృద్ధికి కమిటికి ఎమ్మెల్యే గౌరవ అధ్యక్షులుగాఉంటారని,ఆయన ఆదేశాల మేరకు నూతన కమిటీని ఎన్నుకొని స్మశాన వాటికి అభివృద్ధికి శ్రీకారంచుడుతామన్నారు.ఇందుకు విరాళాలు అందిస్తున్నదాతలకుకృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.